ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక


బుధవారం 14 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 147 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తెలంగాణలో మూడ్రోజుల పాటు వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



## పెట్టుబడుల వేటలో సీఎం రేవంత్ సక్సెస్



హైదరాబాద్, ఆగస్టు 13 (అక్షరం న్యూస్)

పెట్టుబడుల్ని ఆకర్షించడంలో ప్రపంచ దేశాలతో పోటీ పడాలనే లక్ష్యంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన పర్యటన విజయవంతం అయ్యింది. తెలంగాణ రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడుల్ని ఆకర్షించడంలో రేవంత్ బృందం విజయం సాధించింది. పెట్టుబడుల వేటలో భాగంగా అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలో సీఎం రేవంత్ బృందం అనేక కంపెనీలతో సమావేశమై పలు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. అమెరికా నుంచి దాదాపు రూ.31వేల కోట్ల రుపాయల విలువైన పెట్టుబడులు, 30వేలకు పైగా ఉద్యోగాలు తెలంగాణకు రానున్నాయి. పది రోజులుగా అమెరికాలోని పలు రాష్ట్రాలతో పాటు దక్షిణ కొరియాలో పర్యటించారు. 10 రోజుల పాటు నిర్విరామంగా సాగిన విదేశీయానం అనంతరం సీఎం రేవంత్ రేపు ఉదయం తిరిగి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. వచ్చి రాగానే ప్రఖ్యాత ఐటీ సంస్థ కాగ్నిజెంట్ క్యాంపస్‌కు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం సచివాలయంలో అందుబాటులో ఉన్న మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. తుది విడత రుణమాఫీ నిధులకు సంబంధించి ఆర్థిక శాఖతో ప్రత్యేకంగా సమావేశమవుతారు.

ఇక గురువారం పంద్రాగస్టు రోజున గోల్కొంగ కోటలో జాతీయ జెండాను విష్కరించి తెలంగాణ అభివృద్ధి ఉద్దేశించి ప్రసంగిస్తారు. అదే రోజు ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం మెట్‌పల్లి మండలం పెద్దాపూర్‌లో నిర్మాణం పూర్తయిన 'సీతారామ' ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తారు.

## తెలంగాణ మెడికల్ సీట్ల వ్యవహారం

గడవును 15 వరకు పొడిగించిన కాళోజీ వర్సిటీ

హైకోర్టులో పిటిషన్ దాఖలు..విచారణ నేటికి వాయిదా



## బాన్సువాడలోనూ ఉప ఎన్నిక తప్పదు

పోచారంకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం

నియోజకవర్గ నేతలతో కేటిఆర్ చిట్‌చాట్



## సీతారామతో ఉమ్మడి జిల్లాలో గోదావరి గలగలలు

### 15న వైరాలో భారీగా సిఎం రేవంత్ సభ

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

ఖమ్మం,ఆగస్ట్13(అక్షరం న్యూస్):

గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయాలనే సీతారామ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గత ప్రభుత్వం 8 వేల కోట్లతో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ మోటార్లు పాడవకుండా సద్వినియోగం కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వైరా బహిరంగ సభ సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ... ఆగస్ట్ 15న వైరాలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు. ఖమ్మం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన సమీక్షించారు. రైతాంగం తలరాత మార్చే సభగా వైరా సభ నిలవనుందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఖమ్మం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. 'నా జీవిత కోరిక సీతారామతో తీరింది' అని అన్నారు. దక్షిణ అయోధ్యకు రైల్వేలైన్ రాబోతుందని.. త్వరలో కొత్తగూడెం విమానాశ్రయం రాబోతుందని వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ పాలనలోనే భద్రాచలం అభివృద్ధి పూర్తి స్థాయిలో చేస్తామన్నారు. ÷ాజకీయ అసూయతో చేసే విమర్శలను తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. రాజకీయ వేధింపులు అరాచకం తన జీవితంలో లేవన్నారు. రాజకీయ విరోధులైన జలగం వెంగళరావు, రజబ్ అలీ ఇతర నేతలను వ్యక్తిగతంగా విమర్శ చేయలేదన్నారు. తాను చేసిన అభివృద్ధి పనులు పార్టీలకతీతంగా స్వాగతిస్తున్నారన్నారు. పదవులు శాశ్వతం కాదని... చేసిన పనులే చరిత్రలో నిలుస్తాయన్నారు. ప్రజల కోసం పనిచేసే నాయకులు ఏ పార్టీలో ఉన్నా అభిమానిస్తాం తప్ప వ్యక్తిగత విమర్శలు చేయనని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు



## కేజ్రీవాల్, కవితల కస్టడీ పొడిగింపు



న్యూఢిల్లీ,ఆగస్ట్13:

ఢిల్లీ మద్యం విధానం కేసులో అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, భారాస ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీ కోర్టు పొడిగించింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టయి ప్రస్తుతం తిహాడ్ జైలులో ఉంటున్న ఈ నేతలిద్దరి కస్టడీని సెప్టెంబర్ 2వరకు పొడిగించింది. గతంలో విధించిన జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో వీరిని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి కావేరి బవేజా ఎదుట వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు హాజరు పరిచారు. ఈ నేపథ్యంలో జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు.

## నీటిపారుదల శాఖను గాడిలో పెడుతున్నాం

రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి.. నామమాత్రంగా సాగునీరు

గత ప్రభుత్వం కమిషన్ల కోసం రీ డిజైన్ చేసింది

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి



హైదరాబాద్, ఆగస్టు 13 (అక్షరం న్యూస్)

రాష్ట్రంలో నీటిపారుదల శాఖను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి.. నామమాత్రంగా ఆయకట్టుకు సాగునీరు ఇచ్చిందని విమర్శించారు. కమిషన్ల కోసం ప్రాజెక్టులకు పేర్లు మార్చి రీ డిజైన్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

## హైడ్రాకు అసవరమైన సిబ్బంది కేటాయింపు

-ఆస్తుల రక్షణ కోసం 259మంది సిబ్బంది
-ప్రత్యేకంగా హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు
-చెరువుల పరిరక్షణపై రంగంలోకి దిగిన రంగనాథ్
-కమిషనర్ పనితీరుపై దానం ఆగ్రహం
-తన పనికి అడ్డొస్తున్నాడని విమర్శలు



## ప్రతిష్టాత్మకంగా రీజినల్ రింగ్ రోడ్డు

-త్వరితగతిన భూసేకరణ చేపట్టాలి -కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతి కుమారి



# తెలంగాణ మెడికల్ సీట్ల వ్యవహారం

వరంగల్ఆగస్ట్13(అక్షరం న్యూస్:

తెలంగాణలోని మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ (కాంపిటెంట్) కోటా కింద 2024–25 విద్యాసంవత్సరానికి సంబంధించి ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల భర్తీకి వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ తొలి విడత కౌన్సెలింగ్ నోటిఫికేషన్‌ను ఆగస్టు 3న విడుదల చేసింది. ఆగస్టు 4న రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభంకాగా.. 4 నుంచి ఆగస్టు 13తో గడువు ముగియాల్సి ఉంది. అయితే ఈ గడువును మరో రెండు రోజులు పెంచుతున్నట్లు కాళోజీ వర్సిటీ రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ యూజీ రాష్ట్రస్థాయి ర్యాంకులకు ఎంపికైన అభ్యర్థులు ఆగస్టు 15న సాయంత్రం 6 గంటల వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేసుకోవచ్చు. ÷ూష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్లకు స్థానికత వివాదం మళ్లీ హైకోర్టుకు చేరింది. నిబంధనలను సవరిస్తూ రూల్–3ఎను చేర్చిన ప్రభుత్వం.. జులై 19న జీవో నెంబరు 33ను జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే దీన్ని సవాలు చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. మరికొందరు అత్యవసరంగా లంచ్ మోషన్‌లో విచారణ చేపట్టాలని కోరారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. గతేడాది హైకోర్టు వెలువరించిన తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం నిబంధనలను సవరిస్తూ జీవో తీసుకువచ్చిందని కోర్టుకు తెలిపారు. ప్రస్తుత నిబంధన ప్రకారం మెడికల్ సీట్ల ప్రవేశాలకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివి ఉండాలని నిబంధన తీసుకువచ్చారన్నారు. సవరణ వల్ల స్థానికులకే తీవ్ర నష్టం వాటిల్లుతుందని వాదించారు. మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్ల నిమిత్తం దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 13 చివరి తేదీ అని, అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరారు. వాదనలను విన్న ధర్మాసనం ప్రతివాదుల వాదన వినకుండా ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంది. ప్రతివాదులైన వైద్యఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి, కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ, ఎన్‌టీఏలకు నోటీసులు జారీ చేస్తూ విచారణను 14కు వాయిదా వేసింది. జీవో 33పై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ గడువును కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఆగస్టు 15 వరకు పొడిగించింది. ఎంబీబీఎస్ వెబ్‌కౌన్సెలింగ్‌లకు సంబంధించి కాళోజీ వర్సిటీ విడుదల చేసిన అభ్యర్థుల మెరిట్ జాబితాలో ఎంపికైనవారు మాత్రమే వెబ్‌కౌన్సెలింగ్‌లో పాల్గొనాల్సి ఉంటుంది. మెరిట్ జాబితాకు ఎంపికైన అభ్యర్థులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. తెలంగాణలోని కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ రాష్ట్ర స్థాయి ర్యాంకులను ప్రకటించిన సంగతి తెలిసిందే. మొత్తం 49,143 మంది ర్యాంకులను ప్రకటించింది.

## తెలంగాణలో మూడ్రోజుల పాటు వర్షాలు

హైదరాబాద్,ఆగస్ట్13(ఆర్ఎన్ఎ):తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి మోస్తరు వర్షాపాతం కురిసే నమోదయ్యే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సోమవారం నాటి ద్రోణి
రాయలసీమ కొమొరిన్ ప్రాంతం వరకు విస్తరించి సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు పలుచోట్ల ఉరుములు, మెరుపులు.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. శుక్రవారం వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తెలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, జయశంకర్, నల్గొండ, హైదరాబాద్ జీహెచ్ఎంసీలో వర్షం కురిసింది. అత్యధికంగా హైదరాబాద్ నగర పరిధిలోని ఖైరతాబాద్‌లో 8.3 సెంటీమీటర్ల వర్షాపాతం రికార్డయ్యింది.

# బాన్సువాడలోనూ ఉప ఎన్నిక తప్పదు

**హైదరాబాద్, ఆగస్టు 13 (అక్షరం న్యూస్)**

బాన్సువాడ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ మారిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు నందినగర్ నివాసంలో కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారితో ఆయన మాట్లాడారు. పోచారం శ్రీనివాస్ రెడ్డిని అన్ని రకాలుగా గౌరవించినప్పటికీ పార్టీని వీడటం ఆయనకే నష్టమని కేటీఆర్ చెప్పారు. కార్యకర్తల కష్టం మీద గెలిచి ఆ తర్వాత స్వార్థం కోసం పార్టీని వీడటం కార్యకర్తలను బాధించిందన్నారు. అయితే కష్ట కాలంలో పార్టీకి ద్రోహం చేసిన వాళ్లు ఎంత పెద్ద వా÷–ళ్లైనా సరే వదిలిపెట్టేది లేదని వారికి కచ్చితంగా కార్యకర్తలు బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్‌లోకి వెళ్లిన తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డిని కనీసం అడిగిన వాళు కూడా లేని దయనీయ పరిస్థితి వచ్చిందని చెప్పారు.రేవంత్ రెడ్డి పరిపాలన సమర్థత ఏంటో ప్రజలకు తెలిసిపోయిందని? మార్పు పేరుతో జనాన్ని ఏమారుస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. బాన్సువాడ ఉప ఎన్నికల్లో కచ్చితంగా పోచారం ను ఓడిస్తామని చెప్పారు. త్వరలోనే ప్రశాంత్ రెడ్డి, ఇతర పార్టీ సీనియర్ నాయకులు సహా తాను బాన్సువాడలో పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. పార్టీని మోసం చేసి నాయకులు వెళ్లిపోయినప్పటికీ కార్యకర్తలు మాత్రం పార్టీ వీడలేదని?బీఆర్ఎస్‌కు కార్యకర్తలే కొండంత అండ అని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. ఉప ఎన్నికల్లో కచ్చితంగా పార్టీ మారిన వ్యక్తులకు ప్రజలు బుద్ధి చెబుతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. గులాబీ జెండా మీద గెలిచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ వీడినా? గ్రామాల్లో పార్టీ కార్యకర్తలంతా బీఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని పార్టీ శ్రేణులు కేటీఆర్‌కు తెలిపారు.

# శోభిత,నాగచైతన్యలపై విడాకుల కామెంట్స్

### జ్యోతిష్యుడు వేణుస్వామికి షాక్

### 22న హాజరు కావాలంటూ నోటీసులు



**హైదరాబాద్,ఆగస్ట్13(అక్షరం న్యూస్):**

ప్రముఖ జ్యోతిష్యుడు వేణుస్వామికి తెలంగాణ మహిళా కమిషన్ మంగళవారం నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22న మహిళా కమిషన్ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. నాగచైతన్య, శోభిత ధూళిపాళ విడిపోతారంటూ చేసిన వ్యాఖ్యలపై నోటీసులు ఇచ్చింది. మరోవైపు వేణుస్వామికి మద్దతుగా ఆయన భార్య వీణా వాణి వీడియో విడుదల చేసింది. మీడియాపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇటీవల నాగచైతన్య, శోభిత ధూళిపాళ నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత వేణుస్వామి జాతకాలను విశ్లేషణ చేస్తూ చేసిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. 2027లో ఇద్దరు విడిపోతారంటూ వ్యాఖ్యానించారు. గతంలో సమంత, నాగ చైతన్య జంట సైతం విడిపోతారంటూ బయటపెట్టారు. ఆ తర్వాత పలు విషయాలపై జాతకాలు చెప్పినా ఏ ఒక్కటి జరుగలేదు. ఇదిలా ఉండగా.. వేణుస్వామిపై చర్యలు తీసుకోవాలంటూ తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్, తెలుగు ఫిల్మ్ డిజిటల్ మీడియా అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశాయి. గతంలో సినిమాల విడుదల, రాజకీయాలు ఇలాంటి వ్యాఖ్యలు చేసి అభాసుపాలైనా ఆయనకు బుద్ధి రాలేదని.. వ్యక్తిగత విషయాలపై నలుగురిలో మాట్లాడకూడదనే జ్ఞానం లేకుండా వేణుస్వామి వాళ్లు విడిపోతారంటూ వ్యాఖ్యానిస్తున్నారని విమర్శించారు. దీనికి స్పందించిన మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద వేణుస్వామిని పిలిపించి వివరణ కోరుతామని పేర్కొన్నారు. టెలికాస్ట్ చేసిన యూట్యూబ్ ఛానెల్స్‌పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలోనే వేణుస్వామికి మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది.

# నీటిపారుదల శాఖను గాడిలో పెడుతున్నాం

హైదరాబాద్‌లోని జలసౌధలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 15న సీతారామ ప్రాజెక్టు 3 పంపులను ప్రారంభించనున్నట్టు తెలిపారు. 2026 ఆగస్టు 15 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుకు గత ప్రభుత్వం రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టి లక్ష ఎకరాలకు సాగునీరు ఇవ్వలేదు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.27 వేల కోట్లు, సీతారామ ప్రాజెక్టుకు రూ.7,436 కోట్లు ఖర్చు చేసిన అప్పటి ప్రభుత్వం ఒక్క ఎకరాకీ నీళ్లు ఇవ్వలేదు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా.. కల్వకుర్తి, నె÷–టటెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నీటిపారుదల శాఖకు అధిక ప్రాధాన్యం ఇచ్చి నిధులు కేటాయిస్తున్నాం. భారాస నేతలు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. వై.ఎస్.ఆర్ హయాంలో రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టు చేపట్టారు. కానీ, భారాస హయాంలో కమీషన్ల కక్కుర్తి కోసం ఆ ప్రాజెక్టును పక్కన పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వానికి పేరు వస్తుందనే కారణంతో రీడిజైన్ చేశారు. ప్రాజెక్టుల పేర్లు మార్చి, ఖర్చు నాలుగింతలు చేశారని ఉత్తమ్ మండిపడ్డారు. కాంగ్రెస్ చేపట్టిన రాజీవ్, ఇందిరా ఎత్తిపోతలకు సుంకిశాలగా పేరు మార్చి రీ డిజైన్ చేశారని చెప్పారు. రాజీవ్, ఇందిరా ప్రాజెక్టులతో 2 వేల కోట్లతో 6 లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చేవన్నారు. 19 వేల కోట్లతో సీతారామ నిర్మించారని....కమీషన్ల కక్కుర్తితో సీతారామ ఎస్టిమేషన్ ను పెంచారని ఆరోపించారు ఉత్తమ్. బీఆర్ఎస్ హయాంలో సీతారామ కాల్వలకు భూసేకరణ కూడా చేయలేదన్నారు ఉత్తమ్. సీడబ్ల్యూసీ పర్మిషన్ తామే తెచ్చామని కేటీఆర్ చెబుతున్నాడు..కానీ.. ఈ రోజు వరకు సీడబ్ల్యూసీ పర్మిషన్ పూర్తి స్తాయిలో రాలేదన్నారు. బీఆర్ఎస్ వి అన్నీ అబద్దపు ప్రచారాలేనని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేశామన్నారు. సీతారామ మోటర్లు బిగించింది తామేనని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులకు లక్షా 81 వేలు ఖర్చు చేశారని చెప్పారు ఉత్తమ్. బీఆర్ఎస్ పాలనలో ఇరిగేషన్ ను ఆగం చేశారని మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖను గాడిలో పెట్టే పనిలో ఉన్నామన్నారు. కావాలనే ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. కాళేళ్వరంలో లక్ష కోట్లు ఖర్చు చేసినా ఎకరాకు నీళ్లియ్యలేదన్నారు. పదేళ్లు తూతూ మంత్రంగా పని చేశారని చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉండి పెండింగ్ ప్రాజెక్టులు కూడా పూర్తి చేయలేదన్నారు. తాము పెండింగ్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఉత్తమ్ చెప్పారు.

# ప్రతిష్టాత్మకంగా రీజినల్ రింగ్ రోడ్డు

**హైదరాబాద్, ఆగస్టు 13 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి, సెప్టెంబర్ రెండవ వారంలోగా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ పూర్తిచేయాలని సంబందిత జిల్లా కలెక్టర్‌లను ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపై మంగళవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారులు శ్రీనివాస్ రాజు, రెవిన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవిన్ మిట్టల్, అటవీ శాఖ అడిషనల్ సెక్రటరీ ప్రశాంతి, ప్రత్యేక కార్యదర్శి హరిచందన, సంయుక్త కార్యదర్శి హరీష్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, యాదాద్రి, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.యస్. శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రాష్ట్రంలో అత్యధిక ప్రాముఖ్యత సంతరించుకున్నదని, ఈ ప్రాజెక్ట్ సంబంధించి వివిధ దశలలో పెండింగ్ లో ఉన్న భూసేకరణ ప్రక్రియ ను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. భూసేరణ నష్ట పరిహారనికి సంబంధించిన అంశంపై ప్రత్యేక దృష్టి సారించి భూములు కోల్పోతున్న రైతులకు న్యాయ పరమైన నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం అందేవిదంగా జిల్లా స్థాయి లో కలెక్టర్ల అధ్యక్షతన కమిటీలను ఏర్పాటు చేసి భూముల మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కోర్టు కేసుల పై కూడా ప్రత్యేక చొరవ తీసుకుని త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.

# ప్రజావాణికి వెల్లువెత్తిన దరఖాస్తులు

### వివిధ సమస్యలపై 475 మంది వినతులు

**హైదరాబాద్,ఆగస్ట్13(అక్షరం న్యూస్):**

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 475 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 120, మైనారిటీ వెల్ఫేర్ కు సంబంధించి 60, సాంఘిక సంక్షేమ శాఖ కు సంబంధించి 53, పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 38, పౌరసరఫరాల శాఖ కు సంబంధించి 36, ఇతర శాఖలకు సంబంధించి 168 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



# హైడ్రాకు అసవరమైన సిబ్బంది కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 13 (అక్షరం న్యూస్)**

గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు, విపత్తు నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా హైదరాబాద్ డిజాస్టర్, రెస్పాన్స్ అండ్ అసెట్స్ కు అవసరమైన ఆఫీసర్లు, సిబ్బందిని ప్రభుత్వం కేటాయించింది. 259 మంది ఆఫీసర్లు,సిబ్బందిని కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఒక్క ఐపీఎస్, ముగ్గురు గ్రూప్ 1 స్థాయి ఎస్పీలు,5 మంది డిప్యూటీ స్థాయి సూపరింటెండెంట్లు, 21 మంది ఇన్స్పెక్టర్లు,33 మంది సబ్ ఇన్ స్పెక్టర్లు,5 మంది రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు,12 మంది రిజర్వ్ ఎస్ఐలు, 101 మంది కానిస్టేబుల్స్,72 మంది హోంగార్డ్స్,6 మంది అనలిటికల్ ఆఫీసర్లను కేటాయిస్తూ మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఆదేశాలు జారీ చేశారు. 3500 మంది అవసరమని హైడ్రా కమిషనర్ ప్రభుత్వాన్ని కోరిన సంగతి తెలిసిందే. ఇప్పటికే హైడ్రాకు ఛైర్మన్ గా సీఎం రేవంత్ రెడ్డి, కమిషనర్‌గా రంగనాథ్ ఉన్నారు. 2,500 చదరపు కిలో మీటర్ల పరిధి ఉన్న హైడ్రాకు త్వరలోనే ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటవుతుందని రంగనాథ్ వెల్లడించిన సంగతి తెలిసిందే.. ఈ పోలీస్ స్టేషన్ ద్వారానే ఎస్పోటీ ఏర్పాటు చేసి కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెడ్తామన్నారు. హైడ్రాకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉందని చెప్పారు. పార్క్ స్థలాలను కాపాడే కాలనీ సంఘాలకు మద్దతిస్తామన్నారు. హైడ్రాకు మొత్తం 3,500 మంది సిబ్బంది అవసరమని, త్వరలో రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుందని తెలిపారు. హైడ్రా కింద అసెట్ ప్రొటెక్షన్‌తోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ కూడా కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందితో 72 టీమ్స్?ను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. ఇదిలావుంటే గ్రేటర్‌లో ఆపరేషన్ హైడ్రా కొనసాగుతోంది. మంగళవారం నాడు జీహెచ్ఎంసీలో చెరువులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉప్పల్ నల్లచెరువులో కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. చెరువు పర్యవేక్షణకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించ నున్నట్లు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం కమిషనర్ రంగనాథ్‌ను కలిసి ఉప్పల్ నల్ల చెరువులో జరుగుతున్న కబ్జాల గురించి వివరించిన విషయం తెలిసిందే. దీంతో రంగనాథ్ మంగళవారం ఉప్పల్లోని ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న, పరమేశ్వర్ రెడ్డి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి నల్లచెరువును పరిశీలించారు. నల్ల చెరువులో కబ్జాలను, ఆక్రమణలు పూర్తిగా తొలగించడంతో పాటు చెరువు పరిరక్షణ కోసం హైడ్రా పనిచేస్తుందని తెలిపారు. చెరువులను, నాలాలను, ఇతర ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కబ్జాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. మరోవైపు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నందగిరి హిల్స్ హుడా లేఔట్ ఘటన నేపథ్యంలో మంగళవారం నాడు ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... రంగనాథ్‌కు కొత్తగా వచ్చిన పదవి ఇష్టం లేనట్టుందన్నారు. అందుకే తనపై కేసు పెట్టారని దానం తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు. అధికారులు వస్తుంటారు పోతుంటారు.. కానీ తాను మాత్రం లోకల్ అని పేర్కొన్నారు. నందగిరి హిల్స్ హుడా లేఔట్ విషయంలో అధికారులు అతిగా ప్రవర్తిస్తున్నారని ÷ర్ అయ్యారు. ఈ వ్యవహారంలో అధికారులకు ప్రివిలేజ్ నోటీసులు ఇస్తానని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని వార్నింగ్ ఇచ్చారు. అంతేకాదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. హైడ్రా అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నందగిరి హిల్స్ గురుబ్రహ్మ నగర్‌లో పేదల గుడిసెలు కూల్చివేసే అధికారం వారికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. పార్క్ స్థలం అని చెప్పి ఈవీడీఎం వాళ్లు పెద్ద ప్రహరీ గోడ కడుతున్నారని.. బస్తీ వాసులకు దారి లేకుండా ప్రహరీ గోడ ఎలా కడతారు? అని ప్రశ్నించారు. గోడ కట్టొద్దన్నందుకే ఈవీడీఎం అధికారులు తనపై కేసు పెట్టారని దానం తెలిపారు. హైదరాబాద్‌ను హైడ్రా అధికారులకేమీ రాసివ్వలేదని.. ప్రజా సమస్యలపై తన పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తనపై 190 కేసులు ఉన్నాయని.. కేసులకు భయపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు.

# రాజకీయ పార్టీల మైండ్‌గేమ్!

తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించక పోవడంతో పలువురు ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌కు కోల్పోవాల్సి వచ్చింది. ఇది ఎంతవరకు అన్నది తేలడం లేదు. పదిమంది పోయారనని సరిపెట్టుకోవడానికి కూడా లేదు. గతంలో టిఆర్ఎస్ ఆడిన విధంగానే కాంగ్రెస్ కూడగా పాచిలు వేస్తోంది. బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగ కాంగ్రెస్ బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు జారుకుంటున్నారు. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడుతున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే.రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగాలని కోరుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహ రిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా వచ్చిన అవకాశాన్ని కెసిఆర్ వదులుకున్నారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని చెప్పేందుకు జిల్లా యాత్రలు చేపట్టి. రైతులను పరామర్శించినా లాభ ం లేకుండా పోయింది. ఇప్పుడు రుణమాఫీతో రైతుల్లో మళ్లీ కాంగ్రెస్ పట్ల ఆదరణ పెరగింది. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని కెసిఆర్ ఎన్నికల ముందు యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. పార్లమెంట్ ఎన్నికల తరవాత మాతో 20మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని బీరాలు పలికి 10 మంది ఎమ్మెల్యేలను అప్పగించింది. అందుకే కెసిఆర్ తనముందున్న అన్ని అస్త్రాలను ఉపయోగించాలని చూస్తున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 8 ఎంపి స్థానాలు గెలుచుకున్నారు. బిఆర్ఎస్‌ను పూర్తిగా దెబ్బతీసేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. మరో జాతీయ పార్టీ బీజేపీకి మళ్లీ మోదీ క్రేజీ గెలుపు తో దూకుడు మీద ఉంది. అయితే ఆ పార్టీలో కూడా అధ్యక్ష పదవి కోసం ఇప్పుడు కుమ్ములాటలు సాగుతున్నాయి. గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నా..ఆయన సైలెంట్‌గా ఉన్నారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ బిజెపిలో విలీనం అవుతుందన్న ప్రచారం కూడా దెబ్బతీస్తోంది. దీని కోసం అన్ని పార్టీలు మైండ్ గేమ్ స్టార్ట్ చేశాయి. ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ కాంగ్రెస్ మంత్రులు వ్యాఖ్యలు చేస్తున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు
పట్టించుకునే స్తాయిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని జోస్యం చెబుతోంది. అయితే ఈ మూడు పార్టీలు తమదైన శైలిలో మానసిక యుద్దానికి తెర లేపాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాలు గెల్చుకోగా, మిత్రపక్షం సీపీఐ ఒక స్థానంలో గెలిచింది. దీనికితోడు సిఎం రేవంత్‌రెడ్డి తీరుపై సానుకూల దృక్పథం రోజురోజుకూ బలపడుతోంది. అన్నింటికి మించి దొరల పాసలకు దూరంగా ఉంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చెక్ పెట్టిన బీఆర్ఎస్ మళ్లీ కోలుకోకుండా ఉండేందుకు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కింది స్థాయి బీఆర్ఎస్ క్యాడర్ లక్ష్యంగా ఈ ఆపరేషన్ సాగుతోంది. తెలంగాణలో తమ ప్రధాన ప్రత్యర్థి బీజేపీనే తప్ప బీఆర్ఎస్ కాదని నేతలు చెబుతున్నారు. బిజెపి కూడా కాంగ్రెస్ తమ ప్రదాన ప్రత్యర్థిగా చెబుతోంది. అందుకే ఈ రెండు పార్టీలు బిఆర్ఎస్ లక్ష్యంగా విమర్శలకు పదను పెట్టాయి. బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని, దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు కారు దిగడం ఖాయమని ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్ లో నలుగురు మాత్రమే ఉంటారని, మిగతా వారంతా బయటకు రావడం ఖాయమని గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా.. ఊడుతుందా అంటూ...పొలిటికల్ మైండ్ గేమ్‌తో అధికార కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లోకి నెట్టేందుకు కమలం నేతలు కామెంట్స్ చేస్తున్నారు.



# బయ్యారం మండలంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన...

## ఏకలవ్య వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...







**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు 13/అక్షరం న్యూస్...**

మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల పరిధిలోని నామాలపాడు ఏకలవ్య హైస్కూల్ (వసతి గృహం)ను తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్. అనంతరం డైనింగ్ హాల్, కిచెన్, తరగతి గదులు,గ్రౌండ్, లను చూసి పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సౌకర్యాలు కల్పించాలని, రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. గంధంపల్లి, బయ్యారం, ఇరుసులపురం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో గ్రామాలలో ఏ ఎన్ ఎం, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తెలుపుతూ మాత్రలు అందించాలని సూచించారు. ఫైలేరియా (ఏండిఏ) బోదకాలు నివారణ కార్యక్రమం విస్తృతంగా నిర్వహించాలని పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, షెడ్యూలు ప్రకారం కార్యక్రమం నిర్వహించుటకు సంబంధిత వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో నిత్యం వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.సిబ్బంది హాజరు వివరాలు, మందుల స్టాక్ వివరాలను, ఓపి, ఐపి రిజిస్టర్, తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ విజయ, ఎంపీడీవో దైవదినం, ఆర్ సి ఓ హరి సింగ్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సాగర్, కళావతి, రజిత, పవన్ సంబంధిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**- అదనపు కలెక్టర్ జీ. వి. శ్యామ్ ప్రసాద్ లాల్**
**-మాదక ద్రవ్యాల వల్ల కలుగు నష్టాలపై అవగాహన కల్పించాలి**
**-గంజాయి సాగు, రవాణా జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలి**
**-మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 13 అక్షరం న్యూస్**

జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ శ్రీ జి . వి.శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ విస్తరణ అధికారులతో తనిఖీ చేయించాలని, మారు మూల గ్రామాలు , బార్డర్ గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గంజాయి మొక్కలు కనిపిస్తే పోలీసు, ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.అటవీ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో విద్యార్థుల అలవాట్లను పరిశీలించాలని, మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోకి మాదక ద్రవ్యాలు, గంజాయి రవాణా కాకుండా చెక్ పోస్టుల వద్ద పకడ్బందీ నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. డ్రగ్స్



తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, డ్రగ్స్ ఇన్స్ పెక్టర్ పి.శ్రావణ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా రవాణా అధికారి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి, వ్యవసాయ శాఖ అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# విష జ్వరాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**డెంగ్యూ అరికట్టుటకు డ్రై డే ఫ్రైడే నిర్వహించాలి**
**లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం**
**సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి**
**ఆశా నోడల్ సూపర్ వైజర్ సమీక్ష సమావేశంలో వైద్యాధికారి డా.కే ప్రమోద్ కుమార్**



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 13 అక్షర న్యూస్**

ఆశ నోడల్ సూపర్వైజర్స్ సమీక్ష సమావేశం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం మంగళవారం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నిషేధము అనే అంశం మరియు డెంగ్యూ నివారణలో ఆశల పాత్ర అనే అంశములపై వీరికి అవగాహన కల్పించడం జరిగింది ఆశాలు ఇంటింటి సర్వే చేయడం ద్వారా త్వరితగతిన విష జ్వరాల కేసులను గుర్తించి వారికి చికిత్స అందించవచ్చును అని అన్నారు జ్వరాలు తగ్గకుంటే వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించి చికిత్స చేయాలని అని అన్నారు డెంగ్యూ నిర్ధారణమైనచో ఆ గ్రామంలో ప్రత్యేకమైన డెంగ్యూ నివారణ చర్యలను చేపట్టడం వలన అరికట్టవచ్చు అని అన్నారు అందుకే డెంగ్యూ నివారణలో ఆశల పాత్ర చాలా ముఖ్యము అని తెలిపారు అదేవిధంగా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని ఇందులో కొబ్బరి బోండాలు నీటి సీసాలు నీటి గోళాలు మొదలగు నీటి నిల్వ ఉండే పాత్రలలో దోమల లార్వాలు పెరుగుతున్నయా చూసి అట్టి నీటిని తొలగించినట్లు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు ఆశా సమావేశాలలో ఇట్టి విషయాలపై మరియు ఇతర జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని అని అన్నారు ఆడ మగ పిల్లలు ఏవరైనా సమానమనే అనే విషయం ప్రజల్లో అవగాహన పెంచాలని లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి ప్రోత్సహించిన వారికి మూడు సంవత్సరముల జైలు శిక్ష మరియు పదివేల రూపాయల వరకు జరిమానా విధించబడునని అన్నారు ఆశ సూపర్వైర్లు గర్భవతుల రిజిస్ట్రేషన్ 100% అగునట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను పెంచాలని అని అన్నారు మన జిల్లా ప్రధాన ఆసుపత్రి పెద్దపల్లి మరియు జనరల్ ఆసుపత్రి రామగుండంల యందు గర్భవతులకు టిఫా స్కాన్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్

# ప్రజాస్వామ్యానికి పాతర వేసే నూతన క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలి.

**వలసవాద చట్టాల ప్రతిరూపాలే ఈ క్రూర చట్టాలు.**
**ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా సమితి డిమాండ్.**



**నాగర్ కర్నూల్ ఆగష్టు 13(అక్షరం న్యూస్)**

మోదీ సర్కారు తీసుకొచ్చిన మూడు కొత్త చట్టాలను 'భారతదేశ చరిత్రలో అత్యంత క్రూరమైన నేర చట్టాలు' అని,ప్రజాస్వామ్యానికి పాతర వేసే నూతన క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) జాతీయ సమితి పిలుపులో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు.కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 3 క్రిమినల్ చట్టాల గురించి.నాగర్ కర్నూల్ ఏఐవైఎఫ్ అధ్యక్షుడు దేశామోని ఆంజనేయులు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.

అధికార దురహంకారంతోనే కేంద్రం ఇలాంటి చట్టాలు తీసుకొచ్చిందని వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం పార్లమెంటులో 146 మంది ఎంపీలను సస్పెండ్ చేసి. బలవంతంగా ఈ చట్టాలను ఆమోదించిందని, ఈ చట్టాల్లో అనేక తిరోగమన నిబంధనలు ఉన్నాయని వారు విమర్శించారు. అర్ధరాత్రి పోలీసు రాజ్యంతో భారతదేశం మేల్కొంటోందని, న్యాయ శాస్త్రానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలకు ఇది విరుద్ధమని, చాలా విస్తృతమైన పరిణామాలు కలిగి ఉంటుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా అనేకమంది న్యాయకోవిదులు, న్యాయవాదులు, విద్యావేత్తలు హడావుడిగా రూపొందించిన మూడు క్రిమినల్ చట్టాలను వ్యతిరేకిస్తున్నారన్నారు. 17వ లోక్ సభ గడువు కొద్దిరోజుల్లో ముగుస్తుందనగా ప్రజాస్వామ్య విరుద్ధంగా ఎవరో తరుముతున్నట్టు వేగంగా ఆమోదించి జులై 1వ తేదీని అమలులోకి తెచ్చారన్నారు. భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియామ్ (బీఎస్ఏ) లను.ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్పిసి), ఇండియన్ ఎవిడెన్స్ యాక్టు బదులు హిందీలో పలికే కొత్తచట్టాలు తెచ్చారన్నారు. ఎలాంటి సంసిద్ధత, చర్చలు జరపకుండా, నిపుణుల న్యాయప్రవీణుల సూచనలుసైతం ఆలకించకుండా న్యాయవ్యవస్థ మొత్తంలో పూర్తి మార్పులు చేశారని ధ్వజమెత్తారు. మోదీ ప్రభుత్వ విధానాలపై 18వ లోక్ సభ ఎన్నికలపై తీవ్ర కలవరపరిచి భవిష్యత్లో మరింత దెబ్బకొట్టే విధంగా తీర్పు ఇచ్చినప్పటికీ ఏమీ జరగలేదన్నట్లుగా బ్రిటీష్ పాలన నాటికంటే మరింత క్రూరమైన చట్టాలను మోదీ ప్రభుత్వం ఆమోదించి అమలులోకి తీసుకువచ్చిందన్నారు.హిందీ భాషలో ఈ చట్టాలకు పేరుపెట్టే సమయంలోనైనా ఎంత మాత్రం చర్చించలేదన్నారు.స్వాతంత్రోద్యమంలో నాటి జాతీయ నాయకులను జైళ్లలో పెట్టడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఉపయోగించిన 'రాజద్రోహ' చట్టం అమలును సుప్రీంకోర్టు 2022లో నిలిపివేసిందన్నారు. ఈ చట్టంపై సమీక్ష జరుపుతామనీ కేంద్రం నాడు సుప్రీంకోర్టులో తెలిపింది. కానీ, కొత్త చట్టంలో తిరిగి 'రాజ ద్రోహం' చట్టాన్ని 'దేశ ద్రోహం' పేరుతో తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వ విధానాలను విమర్శించడానికి ప్రజలకు ఉన్న హక్కును హరించి వేయటానికే ఈ చట్టం ఉపయోగపడుతుందన్న విమర్శలు ఎంతో కాలంగా ఉన్నాయన్నారు. అరెస్టు సందర్భంగా నిందితుల చేతులకు బేడీలు వేయటాన్ని పునరుద్ధరించటం సరైంది కాదన్నారు. తప్పనిసరిగా బాధితుల నుండి ఫిర్యాదు అందిన వెంటనే ఎస్ఐఆర్ నమోదు చేయాలన్న ప్రస్తుత నిబంధనను తొలగించడాన్ని పాతకాలపు పోకడలకు దేశాన్ని వెనక్కు తీసుకెళ్లడమేనని వారు ఉద్ఘటించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వాడల బాల పీరు. ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మధు, జిల్లా నాయకులు ప్రకాష్, నవీను, ప్రవీను, తరుణ్, తదితరులు పాల్గొన్నారు

# విధి కుక్కలకు వింత రోగాలు...

**వ్యాధుల బారిన పడుతున్న విధి కుక్కలు...**
**వింత వ్యాధులతో గ్రామాల్లో సంచరిస్తున్న వైనం...**
**చర్మ వ్యాధుల బారిన పడుతున్న విధి కుక్కలు, ప్రజలకు సోకుతుందేమోననే ఆందోళలో ప్రజలు...**






**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు13/అక్షరం న్యూస్...**

మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం, చిన్నకిష్టపురం గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నకిష్టపురం, దేశ్య తండ, మంగలి తండ, ఎస్టి కాలనీ, సర్వన్ తండ గ్రామాలలో విధి కుక్కలకు ఫంగస్ వచ్చి, వింత రోగాలు , చర్మ వ్యాధులతో యదేచ్ఛగా తిరుగుతున్నాయి. వింత రోగాలతో కుక్కల ఒంటి పై బొచ్చు ఊడిపోయి చర్మ వ్యాధులతో, నోట్లో నుండి నురగలు తీస్తూ సంచరిస్తుంటే, ఇది గమనించిన ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. చర్మం తోలు ఊడిపోయి బక్క చిక్కి, నిరసించి, గ్రామాల్లో దర్శనమివ్వడంతో విధి కుక్కలకు ఏదో వైరస్ సోకిందని, ఇది ఏ మహమ్మారో నని,ఇది ప్రజలకు సోకుతుందేమోనని, భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే పాఠశాలలకు వెళ్లే పిల్లలపై రెచ్చిపోతు, వెంబడించి గాయపరుస్తున్నాయి. ఇంత జరుగుతున్న ప్రభుత్వం కానీ, ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం విచారకరం. తక్షణమే ఉన్నత అధికారులు చొరవ తీసుకోని వింత వ్యాధులతో బాధపడుతున్న వీధి కుక్కల బారి నుండి ప్రజలను కాపాడాలని, విధి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నారు.

# టిపీసీసీ మీడియాకో ఆర్డినేటర్ గా చౌదరి గౌడ్.



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 13 అక్షరం న్యూస్**

కాంగ్రెస్ అనుబంధ తెలంగాణ మీడియా కమ్యూనికేషన్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన కమ్మగోని చౌదరి గౌడ్ ను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా చౌదరి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం సైనికుల వలే పనిచేసిన ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాంమోహన్ రెడ్డి ఏఐపీసీ రీసెర్చ్ హెడ్ నవీక ఇర్ఫాన్ మీడియా కమ్యూనికేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

# బంగ్లాదేశ్ హిందువులపై దారుణాలను ఉపేక్షించేది లేదు

**-మతోన్మాదానికి నిరసనగా 16న బంద్..**
**-వ్యాపార వాణిజ్య ఐఖ్యవేదిక పిలుపు..**



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 13 అక్షరం న్యూస్**

బంగ్లాదేశులోని హిందువుల పట్ల అక్కడి ముస్లీం చాందసవాదులు జరుపుతున్న దారుణాలను పెద్దపల్లి వ్యాపార వాణిజ్య సంఘం ఐఖ్యవేధిక నాయకులు ముక్తకంఠముతో ఖండించారు ఘోరకలికి నిరసనగా ఆగస్టు 16న పెద్దపల్లి స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఐఖ్యవేధిక కన్వీనరు కావేటి రాజగోపాల్ మాట్లాడుతూ బంగ్లాదేశ్ హిందువులకు అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు హిందువులను టార్గెట్ చేసి చంపడం మహిళలపై అత్యాచారాలు చేస్తూ వీడియోలు తీసి వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేయడం ఏ మత ఆచారమో చెప్పాలని అక్కడి ముస్లీములను ప్రశంచారు ఆ దేశంలో హిందువుల పట్ల జరుగుతున్న అరాచకాలపై ఐఖ్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలని కోరారు హిందువులపై ఇకపై దాడి జరిగితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు శుక్రవారం జరిగే బందులో విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు ప్రతీ ఒక్క వ్యాపారుడు భాగస్వామ్యం కావాలని కావేటి రాజగోపాల్ సూచించారు ఈ సమావేశంలో వివిధ విభాగాలు సంస్థలకు చెందిన వ్యాపారులు దుకాణాదారులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్‌తో మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయల విరాళం అందజేత**

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 13 అక్షరం న్యూస్**

లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపెల్లి ఎలైట్ ఆధ్వర్యంలో లయన్ పెద్దపల్లి శ్రావణ్ కుమార్ ఆర్థిక సాయంతో ఇటీవల మియాపూర్ గ్రామము సుల్తానాబాద్ మండలంకు చెందిన దొడ్ల గంగాధర్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించగా వారి కుటుంబానికి రూ.1000000 పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం మంగళవారం రోజున పెద్దపల్లి లోని కమాన్ వద్ద గల గృహం అభ్యాస్ స్కూల్ నందు అందజేయడం జరిగింది దొడ్ల గంగాధర్ కుటుంబ సభ్యులు లయన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో డిస్ట్రిక్ట్ మెంటార్ బండ బాబు రావు జిఎస్టి కోఆర్డినేటర్ ఊట్ల అశోక్ కుమార్ రీజియన్ ఛైర్పర్సన్ సంపత్ రావు జోన్ ఛైర్పర్సన్ సుష్మ సర్వీస్ కోఆర్డినేటర్ కంకటి శ్రీనివాస్ లయన్ పెద్దపల్లి శ్రావణ్ కుమార్ పెద్దపల్లి రాజేశం ఉపాధ్యక్షులు అతీఫ్ కోశాధికారి వినోద్ మరియు చొప్పరి వంశీ పాల్గొన్నారు



# మందకృష్ణ పోరాట ఫలితంగానే ఎస్సీ రిజర్వేషన్

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 13 అక్షరం న్యూస్**

మాదిగల పక్షాన మందకృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితంగానే సుప్రీంకోర్టు నుండి ఎస్సీ రిజర్వేషన్ తీర్పు విలువడిందని మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ అన్నారు దేశ రాజధాని ఢిల్లీ కేంద్రం నుండి మంగళవారం హైదరాబాదుకు వచ్చిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మాదిగ జాతి పితామహుడు మందకృష్ణకు మాదిగ శక్తి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద ఘన స్వాగతం పలికారు మందకృష్ణకు సురేందర్ సన్నీ పుష్పగుచ్ఛ%శీ% అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు యావత్తు మాదిగ జాతి మందకృష్ణకు రుణపడి ఉంటుందని ఈ సందర్భంగా సన్ని తెలిపారు



# మునుపటి ఛరిష్మా మళ్లీ వచ్చేనా

## బిఆర్ఎస్‌లో ఆవరించిన నిస్తేజం



**హైదరాబాద్,ఆగస్ట13(అక్షరం న్యూస్):**
రానున్న స్థానిక ఎన్నికల్లో గెలిస్తేనే..బిఆర్ఎస్ నిలుస్తుంది. లేకుంటే ఇప్పుడున్న పరిస్థితి కన్నా దారుణంగా ఉంటుంది. పార్టీలో ఉండేవారు ఉండరు. ప్రధాన నేతలు జారుకుంటారు. అందుకే కెసిఆర్ మారోమారు రంగంలోకి దిగాలని కేబర్ కోరరుకుంటోంది. ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని అంటున్నా..ఆయన పెద్దగా కదిలి రావడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఎన్నికల తరవాత గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు. 39 అసెంబ్లీ స్థానాలు గెలవడంతో ఈ దఫా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామన్న అంచనాలు తలకిందులు అయ్యాయి. దీంతో కారు క్యాడర్‌లో నిరూత్సాహం ఆవహించింది. దాన్ని పోగొట్టే ప్రయత్నంలో కేసీఆర్ పలు మీటింగ్‌లు పెట్టినా పెద్దగా ఫలితం రావడం లేదు. ఈ క్రమంలోనే స్థానిక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో గందరగోళ రాజకీయాలు ఉంటాయని ఛోటామోటా నేతలు కార్యకర్తలకు సర్దిచెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డిబీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేసారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడంతో పాటు కార్యకర్తలను కాపాడుకునే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో గెలవడానికి ఎలాంటి అస్త్రలనైనా ఉపయోగించేందుకు రాజకీయ పార్టీలు వెనుకాడవు. అయితే కాంగ్రెస్ పార్టీ కూలుతుందని బీజేపీ–బీఆర్ఎస్ నేతలు చెప్పడం రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీల మైత్రికి ఇదేమైనా నాందియా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. బీజేపీకి ప్రధాన శత్రువు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ జాతీయ పార్టీగా రిజిస్టర్ అయినా దాని
ప్రభావం జాతీయ రాజకీయాల్లో ఏ మాత్రం లేదు. కాబట్టి దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ కన్నా ప్రాంతీయ పార్టీలు ఉంటేనే బీజేపీకి లాభం. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు– మిత్రులు ఉండరన్న నానుడి బీజేపీ– బీఆర్ఎస్ కు వర్తిస్తుంది. అదే రీతిలో శత్రువు–శత్రువు మిత్రువు అన్న నానుడి కూడా ఈ రెండు పార్టీలకు వర్తిస్తుంది. ఎందుకంటే.. జాతీయ స్థాయిలో బీజేపీకి శత్రువు కాంగ్రెస్, రాష్ట్రస్థాయిలో బీఆర్ఎస్ కు శత్రువు కాంగ్రెస్. ఈ సూత్రం ప్రకారం... బీజేపీ– బీఆర్ఎస్ లు రానున్న రోజుల్లో కాంగ్రెస్ ను గద్దె దింపే ప్రయత్నాలు చేసే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఈ రెండు పార్టీలు చేర్చుకుంటాయా లేక, బీఆర్ఎస్,బీజేపీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ చేర్చుకుని కౌంటర్ ఎటాక్ చేస్తుందా... అన్నది మాత్రం వేచిచూడాల్సిందే. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది. ప్రజల్ని మళ్లీ ఉద్యమ స్థాయిలో సిద్ధం చేయాలని కేసీఆర్ పట్టుదలగా ఉన్నారు.
మళ్లీ ఉద్యమ కేసీఆర్ ÷–ను చూపిస్తానని కేసీఆర్ గతంలో ప్రకటన కూడా చేశారు. ఇకపోతే తాను జనాలను కలవదలుచుకున్నపుడు మాత్రమే కేసీయార్ పర్యటనలు చేసేవారు. అంతేకాని జనాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని పర్యటించింది చాలా తక్కువ. విపత్తుల సమయంలో కూడా పార్టీ వర్కింగ్ ప్రెసిడింట్, మాజీమంత్రులు కేటీయార్, హరీష్ రావులే పరామర్శించేవారు. వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పత్తిరైతులు
గిట్టబాటు ధరలకోసం ఆందోళనచేస్తే ఎవరూ పట్టించుకోలేదు. కామారెడ్డి మున్సిపల్ మాస్టర్ ప్లాన్ సహా అనేక అంశాల్లో ప్రజల ఆందోళనలను ఎప్పుడూ పట్టించుకోలేదు. బహింగసభల వల్ల ప్రయోజనం ఉండదని నేరుగా ప్రజల్ని కలవాలని అనుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని చూస్తుంటే బీఆర్ఎస్ అభ్యర్ధులను జనాలు పట్టించుకుంటున్నట్లు లేదు. క్యాడర్ సహకారం లేకపోవడంతో నేతలు నిమిత్త మాత్రులుగా మగిలిపోతున్నారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ నేతలు ఉంటారా జారుతారా అన్నది కూడా ప్రశ్నార్థకమే.

## న్యాయం చేయాలంటూ కలెక్టర్ కార్యాలయంకు పెట్రోల్ డబ్బాతో వచ్చిన బాధితులు


పెట్రోల్ డబ్బాను లాక్కున్న సెక్యూరిటీ
అక్రమ పట్టా చేసుకున్న శ్రీనివాస్ ను ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్



**మంచిర్యాల జిల్లా / మంచిర్యాల టౌన్ / ఆగస్ట్ 13 / అక్షరం టౌన్ న్యూస్ : -**
మంచిర్యాల కలెక్టర్ కార్యాలయంలో బాధితులు పెట్రోల్ డబ్బాతో రావడంతో కార్యాలయంలో కలకలం రేపింది. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాధితులు న్యాయం చేయాలంటూ మూడు పెట్రోల్ డబ్బాలతో వచ్చారు. కన్నెపల్లి మండలంలోని టేకులపల్లి గ్రామా శివారులో గల 11 ఎకరాల భూమిని పెన్షన్ ఇప్పిస్తానని చెప్పి శీలం శ్రీనివాస్ అనే వ్యక్తి అక్రమ పట్టా చేసుకున్నాడని శీలం బాయక్క, శీలం పోషయ్య, శీలం సత్తయ్యలు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఆ భూమి నలుగురు అన్నదమ్ములకు చెందవలసిన భూమి కాగా శీలం కిష్టయ్య కొడుకైన శీలం శ్రీనివాస్ దొంగ పట్ట చేసుకున్నాడని, బాధితులు కలెక్టర్, ఆర్డీవో కు మొరపెట్టుకున్నారు. శ్రీనివాస్ పై ఈ విషయంలో చీటింగ్ కేసు కూడా నమోదు అయిందని, తమ భూమి తమకు ఇప్పించాలని వృద్ధులు అధికారులను వేడుకున్నారు. శ్రీనివాస్ మంచిర్యాల పంచాయతీరాజ్ కార్యాలయంలో ఉద్యోగిగా పని చేస్తాడని, మమ్మల్ని మోసం చేసిన శ్రీనివాస్ ను ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని వృద్ధులు అధికారులను వేడుకున్నారు. గత కొద్దిరోజులుగా వృద్ధులమైన మేము అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని మాకు ఆత్మహత్య శరణ్యమని పెట్రోల్ వెంట తెచ్చుకున్నారు. అక్కడే ఉన్న సెక్యూరిటీ గమనించి పెట్రోల్ డబ్బాలు లాక్కున్నారు. కాగా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ హామీ ఇవ్వడంతో బాధితులు అక్కడి నుండి వెళ్లిపోయారు.

## గత మెరిగి ప్రవర్తించాలని, హరీష్ రావు అనుచిత వ్యాఖ్యలపై పైడి ఫైర్...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం / ఆగస్టు 13 / అక్షరం న్యూస్ :-
తెలంగాణ ప్రజల ఆరాధ్య నాయకుడు తుమ్మల నాగేశ్వరావు పట్ల హరీష్ రావు,తెలిసి తెలియని అనుచిత వ్యాఖ్యలపై దమ్మపేట మండల సీనియర్ నాయకుడు పైడి వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు నుండి నేటి వరకు తిరుగులేని ప్రజానాయకుడిగా, ప్రజా సేవకుడిగా పేరుగాంచి ప్రభుత్వాలతో సంబంధం లేకుండా ఎనలేని ప్రజాదారణ పొందిన తుమ్మలపట్ల తెలిసి తెలియని అవాకులు చవాకులు పేలడం మంచిది కాదని ఆయన అన్నారు. నాటి నందమూరి తారక రామారావు పరిపాలన నుండి నేటి రేవంత్ రెడ్డి పాలన వరకు రాష్ట్రంలో తుమ్మల పేరు తెలియని వారు లేరని, ఆయన మొట్టమొదటిసారి చిన్న నీటి శాఖ పారుదల శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించి దగ్గర నుంచి నేటి ప్రభుత్వ వ్యవసాయ శాఖ మంత్రిగా కొనసాగుతున్నారంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయనను తమ గుండెల్లో పెట్టుకున్నారు అనేది తెలుసుకొని మాట్లాడాలని పైడి వెంకటేశ్వరరావు హితవు పలికారు.
ఏనాడు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న హరీష్ రావు తుమ్మల నాగేశ్వరావు ప్రాతినిధ్యం వహించే జిల్లాలకు విచ్చేసి ఉంటే ఆయన చేసిన అభివృద్ధి యొక్క విధి విధానాలు అర్థమయ్యే ఉండేవి అని ప్రభుత్వాలకు సంబంధం లేకుండా ప్రజా నాయకుడు ప్రజా నాయకుడే అని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజనులకు, గిరిజనేతరులకు తగు న్యాయం చేయగల దమ్ము, సత్తా ఉన్న నాయకుడు తుమ్మల నాగేశ్వరావు అని అందుకే నేటికి కూడా ప్రజాపాలనలో కొనసాగుతున్నారని దమ్మపేట మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు తెలియజేశారు.



## ఆర్థిక అభివృద్ధి పేరుతో వంచన

### ఆదానీ వ్యవహారంపై నోరుమెదపని నేతలు
### పదేళ్లుగా తీవ్ర ఆర్థిక ఒడిదుడుకుల్లో జనం



న్యూఢిల్లీ,ఆగస్ట13: వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగించారు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. ఆదానీ, అంబానీల సేవలె మునిగిపోయారనన్న విమర్శలు బలపడుతున్నాయి. తాజాగా ఆదానీ, సెబీ వ్యవహారంపై దుమారం రేగుతోంది. జెపిసి విచారణకు విపక్షాలు డిమాండ చేస్తున్నాయి. అయితే ఈ వ్యవహారాన్ని పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ధి పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం
తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి.
వికసిత భారత్ పేరుతో పంద్రాగస్ట్ వేడుకలుకు ప్రధాని మోడీ సిద్దం అవుతున్నారు. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నా మంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జివిస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జివిస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు.
సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జివిస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేదని,కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని బడ్జెట్‌లో చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు
ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధం లోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది.

## పెరేడ్ గ్రౌండ్ సందర్శించి అధికారులకు దిశానిర్దేశం చేసిన..జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 13 (అక్షరంన్యూస్)**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కారించుకొని ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో చేపట్టనున్న ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం పెరేడ్ గ్రౌండ్ సందర్శించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందిగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు భద్రత, బందోబస్తు, పోలీసుల కవాతు రిహార్సల్స్ తదితర ఆంశలపై అధికారులతో చర్చించారు. జెండా ఆవిష్కరణ,ముఖ్య అతిధి ప్రసంగం, స్వాతంత్ర్య సమరయోధుల సన్మానం, ఆనంతరం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు అందించే ప్రసంసాపత్రాల ప్రదానం లను అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఎక్కడా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. పారిశుద్ధ్యం, వేడుకలకు వచ్చే ప్రజలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించే పిల్లలకు త్రాగునీరు, తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ముందస్తుగా రిహార్సల్స్ చేసుకుంటే సమస్యలు రావని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ. నరేష్ కుమార్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, ఏసీపీ సి. సుశీల్ సింగ్, ఆర్ఎంఓ రాజశేఖర్ అర్బన్ తాసిల్దార్ సిహెచ్. స్వామి, ఆర్ఐ కామరాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## రైతులందరికి రుణమాఫీ ఎందుకు చేయలేదు

### మంత్రి పొన్నం ప్రభాకర్ రిబ్బన్ కటింగ్ మాస్టర్
### ఎద్దేవా చేసిన బిఆర్ఎ నేతలు పెద్ది తదితరులు

**హైదరాబాద్,ఆగస్ట13(అక్షరం న్యూస్):**
: మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పరిపాలనపై కనీస అవగాహన లేదని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ నేతలను తిట్టడమే కాంగ్రెస్ నాయకులు పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ హయాంలో కొనుగోలు చేసిన బస్సులకు హస్తం పార్టీ నేతలు రిబ్బన్ కట్‌చేస్తున్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో రైతులందరికి రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వేలాది మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలు ఎర్రోళ్ల శ్రీనివాస్, పల్లె రవికుమార్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రకరకాల కారణలతో రైతులకు రుణాలు మాఫీ చేయడం లేదని విమర్శించారు. రుణమాఫీ కోసం బీఆర్ఎస్ తరఫున కాల్ సెంటర్ పనిచేస్తుందన్నారు. ఇప్పటివరకు మాఫీపై సుమారు 75 వేల ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. ఇంకా చాలామంది రైతులు ఆగస్టు 15 కోసం చూస్తున్నారని చెప్పారు. 15వ తేదీ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ప్లలెల్లో పర్యటించడం అనుమాణమేనని తెలిపారు. రుణమాఫీ కోసం రూ.45 వేల కోట్లు అవసరముంటే.. రూ.18 వేల కోట్లతోనే మమ అనిపించాలని చూస్తున్న ప్రభుత్వ కుట్రలు రైతులకు అర్థమవుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్
9 నెలల పాలనలో రూ.50 వేల కోట్ల అప్పు అయిందన్నారు. త్వరలో కాంగ్రెస్ నేతల అరాచకాలను బయటపెడతామని చెప్పారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు ఎందుకు పెరుగుతున్నాయని ప్రశ్నించారు. కాగా, పోలీసుల పహారా మధ్య కాంగ్రెస్ పాలన సాగుతున్నదని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు.

## పతంజలి ప్రకటనల వ్యవహారం

### రాందేవ్ బాబా, ఆచార్య బాలకృష్ణలకు ఊరట
### ధిక్కరణ కేసును మూసేసిన సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ,ఆగస్ట13: యోగా గురు రామ్‌దేవ్ బాబా కు భారీ ఊరట లభించింది. తప్పుదోవ పట్టించే ప్రకటనలను రూపొందించారని పతంజలి ఆయుర్వేద్ ఎండీ ఆచార్య బాలకృష్ణ, యోగా గురు బాబా రామ్‌దేవ్‌లపై నమోదైన ధిక్కరణ కేసును సుప్రీంకోర్టు మూసివేసింది. ఈ ప్రకటనలకు సంబంధించి రామ్ దేవ్ బాబా, ఎండీ ఆచార్య బాలకృష్ణ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పిన విషయం తెలిసిందే. ఇకపై
అలాంటి యాడ్స్ ఇవ్వబోమని కోర్టుకు విన్నవించారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న సుప్రీం ధర్మాసనం.. వారిపై ధిక్కరణ కేసును మూసివేసింది. కొవిడ్ వ్యాక్సినేషన్, అల్లోపతికి వ్యతిరేకంగా పతంజలి ప్రచారం చేసిందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆరోపించింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. దీనిపై జస్టిస్ హిమా కోహ్లీ, అమానుల్లాతో కూడిన ధర్మాసనం విచారణ జరుపుతోంది. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా పంతజలిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అయితే, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, ఆరోపించిన తప్పుదోవ పట్టించే ప్రకటనలను పతంజలి ప్రింట్ మీడియాలో ప్రచురించింది. జనవరి 3, 2024న జరిగిన విచారణలో పతంజలిపై ధిక్కార చర్య తీసుకున్నందుకు బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ధిక్కార నోటీసులు జారీ చేసినా స్పందన లేకపోవడంతో.. ఇద్దరిని వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది. బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ క్షమాపణలు కోరారు. ఆ క్షమాపణలను కోర్టు తిరస్కరించింది. తప్పుడు ప్రకటనలపై క్షమాపణలు కోరుతూ పత్రికల్లో యాడ్స్ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. మళ్లీ 7న విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం పతంజలిని మందలించింది. ఆ తర్వాత విచారణలో బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణలకు వ్యక్తిగత హాజరు నుంచి సర్వోన్నత న్యాయస్థానం మినహాయింపును ఇచ్చింది. అనంతరం మే 14న తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం.. నేడు తీర్పు వెలువరించింది. కోర్టు ధిక్కరణ కేసును ముగిస్తూ తీర్పు వెలువరించింది. అయితే, తమ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా న్యాయస్థానం హెచ్చరించింది.

# చొప్పదండి ప్రాథమిక సహకార సంఘాన్ని సందర్శించిన వివిధ రాష్ట్రాల సహకార బ్యాంక్ అధికారులు




చొప్పదండి /కరీంనగర్, ఆగస్టు 13 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని బర్డ్ మంగళూరుకు చెందిన సీనియర్స్ ఆఫీసర్స్ బృందం, వివిధ రాష్ట్రాల సహకార బ్యాంక్ అధికారులు సందర్శించారు. సొసైటీ అధ్యక్షులు వేల్మ మల్లారెడ్డి వారికి సంఘం అందిస్తున్న వివిధ రుణాలు, సేవల గురించి వివరించారు. చొప్పదండి సహకార సంఘానికి ఎల్లవేళలా సహాయ సహకారాల అందిస్తున్న జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ రవీందర్ రావు కి, సీఈవో సత్యనారాయణ రావు కి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పి డి సి రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ సహకార సంఘం అందిస్తున్న వివిధ రకాలైనటువంటి సామాజిక సేవలను,రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం,సిబ్బందికి ఇన్సూరెన్స్ సౌకర్యం రైతులకు ఇచ్చే డివిడెంట్, ఇతరత్రా సేవల గురించి పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ డీజీఎం ఇంతియాజ్ అలీ , కేడీసీసీ చొప్పదండి బ్రాంచ్ మేనేజర్ మనోజ్ కుమార్, సూపర్వైజర్ చంద్ర రెడ్డి,సహకార సంఘం డైరెక్టర్ గుర్రం ఆనంద్ రెడ్డి , సొసైటీ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి లు పాల్గొన్నారు

## వృద్ధాప్య ఆయుర్వేద శిబిరం విజయవంతం



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఆగస్టు 13/ అక్షరం న్యూస్ : భద్రాచలం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి క్యాంప్ ఇంచార్జి గుమ్మడి అరుణ ఆధ్వర్యంలో స్థానిక సరోజినీ వృద్ధాశ్రమంలో వృద్ధాప్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి అరుణ మాట్లాడుతూ ఆయుర్వేద మందులు వాడటం వలన ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండదని, దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేదిక మందులు మంచిగా పని చేస్తాయని అన్నారు. ఈ వైద్య శిబిరన్ని 150 మంది వృద్ధులు వినియోగించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో కీళ్ల నొప్పులు, అజీర్ణం, రక్తపోటు, మధుమేహం, చర్మ వ్యాధులకు పరీక్ష చేసి ఉచితంగా మందులు సరఫరా చేశారు. ఈ వైద్య శిబిరంలో జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ మహేష్ గౌడ్, ఫార్మసిస్ట్ జి వీరయ్య, బి విజయ్ కుమార్ ఎం ఎన్ ఓ, ఆశ్రమ నిర్వాహకులు రఫీ తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగురాలికి వసుధ పౌండేషన్ చేయూత



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 13/ అక్షరం న్యూస్ : పట్టణం లోని సుభాష్ నగర్ కాలనీకు చెందిన ఓ దివ్యాంగురాలికి వసుధ పౌండేషన్ మంగళవారం ఆర్థిక సాయంను అందచేసి చేయూతనందించింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఆ కాలనీకు చెందిన బానోత్ సుభద్రకు భర్త మరణించగా ఉన్న ఒక్క కుమార్తె దివ్యాంగురాలు, సుభద్రకు గుండెజబ్బుతో పాటు వెన్నుపూసకు దెబ్బ తినటంతో ఇంటిగడవని స్థితిలో ఉంది. అదేవిధంగా దివ్యాంగురాలైన కుమార్తెకు సైతం ఆరోగ్యం బాగోలేదు. ఇటీవల భద్రాచలంకు చెందిన చేతనా మీ సేవా నిర్వహకులు రంజిత్‌నాయక్ ఇటీవల నిత్యవసర సరుకులు, ఆర్థిక సాయం అందచేశారు. వసుధ పౌండేషన్ డివిజన్ భాద్యులు వేఘ్నేశ్న శ్రీనివాస రాజుకు ఆ కుటుంబం పరిస్థితిని వివరించారు. ఆయన పౌండేషన్ ఛైర్మన్ మంథెన వెంకటరామరాజు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఛైర్మన్ సంస్థ తరుపున ఆర్థిక సాయం విడుదల చేశారు. మంగళవారం రూ.10వేలను దివ్యాంగురాలికి అందచేయగా వారు పౌండేషన్ ఛైర్మన్. మంథెన వెంకటరామరాజు, బాధ్యులు వేఘ్నేశ్న శ్రీనివాస రాజు సమాచారం అందచేసిన చేతన మీ సేవ నిర్వహకులు భూక్యా రంజిత్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు పివి సత్యనారాయణ, క్లాసిక్ షరిప్, రంజిత్ నాయక్, బీఆర్ఎస్ నాయకురాలు సీతామహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం పట్టణంలో సంచలనం

**అప్పుడే పుట్టిన పసికందును, కవర్లో చుట్టి బ్రిడ్జి కింద ఉన్న రాళ్లగుట్టపై పడేసిన గుర్తుతెలియని వ్యక్తులు ..**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 13/ అక్షరం న్యూస్ : గోదావరి వంతెన కింద అప్పుడే పుట్టిన మృత శిశువు ప్రత్యక్షం అయ్యింది. ఇంకా ఒంటిపై రక్తం కూడా ఆరలేదు. కన్న తల్లి కాఠిన్యమో... పేదరికమో తెలియదు కానీ, సభ్య సమాజం ముక్కున వేలు వేసుకునేలా. శిశువును బ్రిడ్జి క్రింద బండ రాళ్లపై పడేసినారు శిశువును చూసిన వాళ్లు పోలీసులకు విషయం తెలపగా పోలీసులు మృత శిశువు ( బాలుడు )ని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు పోస్ట్ మార్టం నిమిత్తం తరలించారు. ఏదైనా వైద్యశాలలో మృతి చెందితే శిశువును ఖననం చేసే స్థోమత లేక ఇలా వదిలి వెళ్ళారా...? లేక బ్రతికి ఉన్న శిశువును వదిలి వెళ్ళితే మృతి చెంది వుంటుందా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. ప్రైవేటు వైద్యశాలలలో ఈరోజు జరిగిన డెలివరీ రిజిస్టర్ పరిశీలిస్తే, నిజాలు వెలుగు లోకి వచ్చే అవకాశం ఉంది.

# జింకిరి రమేష్ మృతితో భీమరపల్లి గ్రామంలో విషాదం





ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 13(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని భీమరపల్లి గ్రామానికి చెందిన జింకిరి రమేష్ చికిత్స పొందుతూ మృతి చెందడంతో భీమరుపల్లె గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి కొన్ని కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కు తరలించారు చికిత్స పొందుతూ మృతి చెందిందని వైద్యులు తెలపడంతో కుటుంబ సభ్యులు దుఃఖ సాగరం లోకి వెళ్ళిపోయారు మృతుడికి కొడుకు కూతురు భార్య ప్రమీల ఉన్నారు గ్రామంలో అందరితో కలిసి వెలిసి తిరిగే వ్యక్తి మృతి చెందడానికి తెరవడంతో భీమవరం పల్లె గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి మృతుడు జింకిరి రమేష్ నిరుపేద కుటుంబం కావడంతో ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుచున్నారు

## ప్రతి ఒక్కరూ దేశ ఔన్నత్యాన్ని తెలుసుకోవాలి

**- నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 13/ అక్షరం న్యూస్ : ప్రతి ఇంట్లో మువ్వన్నెల జాతీయ జెండా రెపరెపలాడాలని ప్రతి ఒక్కరూ దేశభక్తితో మెలగాలని నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డిలు పిలుపునిచ్చారు. నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం శివరాంపల్లిలోని శివాజీ ప్రజా పొదుపు సంఘం, ప్రభుత్వ ఆరోగ్యం కేంద్రం వారికి జాతీయ జెండాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల హృదయాలలో దేశభక్తి భావాన్ని పెంపొదించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని ఆయన కోరారు. యువత దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. మన దేశ ఔన్నత్యాన్ని నేటి యువతకు, చిన్నారులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి, పురుషోత్తం డాక్టర్ వందన రాజన్, కమ్యూనిటీ ఆర్గనైజర్ గౌరీ, ఆశ వర్కర్లు స్వాతి, చెన్నమ్మ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి.....

**టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కృష**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 13/ అక్షరం న్యూస్ : మండలంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమం పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి రమ గారి అధ్యక్షతన బాలికోన్నత పాఠశాల భద్రాచలం నందు ఉపాధ్యాయులను ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కృష్ణ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని, రాష్ట్రప్రభుత్వం బకాయిపడిన ఐదు వాయిదాల డి ఎ సాధించుకోవాలని, ఆమోదయోగ్యమైన ఫిట్మెంట్తో 1-07- 2023 నుండి తెలంగాణ రెండవ పిఆర్సి అమలు చేయించుకోవాలని, ట్రెజరీ



ఆమోదం పొంది అధ్యక్ష శాఖ వద్ద మూలుగుతున్న బిల్లులన్నింటిని క్లియర్ చేయించుకోవాలని, డీఈవో డిప్యూటీఈవో ఎంఈఓ డైట్ బీఈడీ కాలేజీ లెక్చరర్ ప్రమోషన్లు జూనియర్ లెక్చరర్ లో 40% ప్రమోషన్ కోట పునరుద్ధరించాలని పలు సమస్యలపై ఉద్యోగులందరూ కలిసి టీఎస్ యుటిఎఫ్ నాయకత్వంలో ఐక్యంగా పోరాటం చేసి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్, మండల అధ్యక్షులు ఎం రమేష్ చంద్, ఉపాధ్యక్షులు ఎస్ ఆశాలత, మండల కార్యదర్శి కే పుష్పలత మరియు పాఠశాల ఉపాధ్యాయిని లు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన దాసరి ఉష



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 13(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన కంకణాల రాజిరెడ్డి మరణించగా విషయం తెలుసుకొని మృతుని స్వగృహానికి వెళ్లి మృతుని ఫోటో పూలమాల ఏసి నీవల్ల అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్ ఒంగోలు వెంకటేష్ కంకణాల మధుసూదన్ రెడ్డి గూడెం మాజీ సర్పంచ్ గోవిందరావు స్వామి గట్టు మహేష్ బండ నిఖిల్ కుమార్ యాదవ్ కళ్యాణ్ రాసాల అశోక్ సతీష్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## బీజేఎంసీ పద్మశ్రీ హిల్స్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 13/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పద్మశ్రీ హిల్స్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. ఈ కమిటీలో అధ్యక్షులు ఉమామహేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అమరేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి - సతీష్, ట్రెజరర్ - సావార్కర్, ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా పవన్ కుమార్, రవి కిరణ్, సాయిధేశ్వరరావు, మల్లారెడ్డి, మునావర్ బైగ్ లను సభ్యులుగా ఎన్నుకున్నారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా 7 వ డివిజన్ కార్పొరేటర్ గా కొత్త కమిటీకి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. కాలనీలో ప్రధానంగా మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి చొరవతో కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ మేరకు స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 13(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి, గట్ల నర్సింగాపూర్ గ్రామాల్లో పలువురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నరసింహ, రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆదరి రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు గజ్జల సురేష్, కాంగ్రెస్ నాయకులు మహేష్, సతీష్, వెంకన్న, బాబు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులకు ఘన సన్మానం



హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 13(అక్షరం న్యూస్):

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో స్వాతంత్ర్య భారత పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం మండలంలోని ముల్కనూర్ స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో, 30 మంది స్వాతంత్ర్య సమరయోధులను, ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ నాగరాజు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిజిఎం రాకేష్ కుమార్ ఆదేశానుసారం ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం వరకు ఈ సన్మాన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఇండ్లకు వెళ్లి వారిని సత్కరిస్తామని, వారికి పెన్షన్ అందడంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత ఎస్ బి ఐ శాఖ మేనేజర్ ను సంప్రదించాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ల సమస్యలపై ప్రతి ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ఎస్బిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమం పట్ల స్వాతంత్ర్య సమరయోధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ అధికారులు, బ్రాంచ్ అకౌంటెంట్ శ్రీనివాస్, స్వాతంత్ర్య సమరయోధులు బొజ్జపూరి వెంకటయ్య, రాఘవరెడ్డి, కర్రీ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎంతోమందికి అవయవ నేత్రదానంతో పునర్జన్మను ప్రసాదించే భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉంది అంతర్జాతీయ అవయవ దాన దినోత్సవంలో భీష్మచారి



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 13(అక్షరం న్యూస్) అవయవ నేత్రదాన సేకరణ చేసి ఎంతోమంది జీవితాల్లో వెలుగు నింపేందుకు అవకాశం కలిగించినందుకు నా జీవితం ధన్యమైందని అదేవిధంగా నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మెరుగు భీష్మచారి అన్నారు ఈ సందర్భంగా ఓదెల జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ అవయవ దాన దినోత్సవం ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి. టీచర్లకు, విధ్యార్థులకు అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా భీష్మ చారి మాట్లాడుతూ.సమాజంలో ప్రమాదాలతో మరియు ప్రాణాంతక వ్యాధులతో అవయవాలు దెబ్బతిని ప్రతి 15 నిముషాల కొకరు అర్ధాంతర మరణాలకు గురి అవుతున్నారని ఈ మరణాలను తగ్గించేందుకు మార్గం బ్రెయిన్ డెడ్ అయిన వారు అవయవదానం చేయడం చాలా మేలని తెల్పారు.ఈ అవయవ,శరీర,నేత్రదానాల పట్ల అవగాహన పొందిన ఓదెల మండలం చుట్టు పక్కల గ్రామాల ప్రజలు 180 నేత్ర, 3అవయవ,ఒక్కరు శరీర దానం చేసి ఆదర్శంగా నిలవడం స్పూర్తి దాయకమని ప్రశంసించారు మనకు తెలియక మరణించిన వారిని పొందబెట్టడం కాల్చివేయడం జరుగుతుంది కానీ దాని విలువ తెలిసినవారు అవయవ నేత్రదానాలకు సహకరిస్తే ఆ నేత్రదానం తో ఇద్దరి చూపులేని వారికి చూపులు ప్రసాదించడంతో వారు ప్రతి రోజు నాకు నేత్రదానం చేసిన వారి కుటుంబాలు చల్లగా ఉండాలి అని ప్రతిరోజు దీవించడం జరుగుతుందని అలాంటి అవకాశం నేత్రదానం చేసిన కుటుంబాలకు దక్కుతుందని అన్నారు అదేవిధంగా చనిపోయిన తర్వాత కూడా మన నేత్రాలతోటి మరో ప్రపంచాన్ని ఇంకొంత కాలం చూడడమే మహాభాగ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని, మరణానంతరం ఉపయోగపడే అవయవ,శరీరాలను మట్టిలో వృధా పోనీయకుండా దానం చేసి ధన్య జీవులు కావాలని పిలుపునిచ్చారు ఈ నేపథ్యంలో ప్రతిమ మెడికల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ అవయవ దాన దినోత్సవం నిర్వహించారు పాల్గొన్నవారు ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ క్యాత%శీ%.మల్లేశం నరహరి రాజ మల్లయ్య .మాజీ హెచ్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు. క్యాత%శీ%. మల్లేశం టీచర్స్ హెచ్ఎం వెంగళపద్మ,బండి,శోభారాణి.కొమురెల్లి.అశోక్, సుమన్ ఫ్రాన్సిస్ రెడ్డి రాజేందర్ రెడ్డి.సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కిట్ ఇండియా మూమెంట్ సెమినార్ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం...




మెదక్, బ్యూరో, నర్సాపూర్, ఆగస్టు, 13( అక్షరం న్యూస్):

మెదక్ జిల్లా నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రీకృష్ణ విజ్ఞాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్విట్ ఇండియా మూమెంట్ సెమినార్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మాజీ ఎమ్మెల్యే చిలుముల మదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ మణిదీప్ వివిధ అధికారులు నాయకులు డిగ్రీ కాలేజ్ ఉపాధ్యాయు ల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

జనగామ జిల్లా/ రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 13: ఆర్థిక ఇబ్బందులకు తోడు



కుటుంబ కలహాలతో మనస్థాపనికి గురై రైలు కింద పడి ఆత్మహత్య వేసుకునేందుకు ప్రయత్నించిన ఆటో డ్రైవర్ ను పోలీసులు కాపాడిన సంఘటన మండలంలోని నిడిగొండ గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. నిడిగొండ గ్రామానికి చెందిన తూడి సతీష్ ఆటో డ్రైవర్ గా పని చేస్తు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో పాటు కుటుంబ తగాదాల విషయంలో భార్యతో గొడవపడిన సతీష్ క్షణికావేశం తో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంటానని వెళ్లాడు. కుటుంబసభ్యులు డయల్-100కు ఫోన్ చేయగా, వెంటనే పోలీస్ పె హెూలింగ్ వాహనం సిబ్బంది స్పందించి రైలు పట్టాల వద్దకు వెళ్తున్న సతీష్ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి కౌన్సిలింగ్ చేసి నీవు చనిపోతే.. నీ కుటుంబం వీదిన పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అందుకు నువ్వే బాధ్యుడవుతావని వివరించి కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా తక్షణమే స్పందించి వ్యక్తితో పాటు కుటుంబం జీవితాన్ని ర వెంచారని, సతీష్ను కాపాడిన పోలీస్ సిబ్బంది సురేష్, యుగంధర్ ను సిఐ ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, నిడిగొండ గ్రామస్థులు అభినందించారు.

# తల్లాడలో బదిలీపై వెళ్లిన వైద్య సిబ్బందికి ఘన సన్మానం..



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 13 (అక్షరంన్యూస్)

తల్లాడ ప్రాథమిక కేంద్రంలో పనిచేసి ఇటీవల జరిగిన బదిలీలలో వివిధ ప్రాంతాలకు వెళ్లిన సిబ్బందికి తల్లాడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, సిబ్బంది ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వసంత కుమారి, శ్రీమతి సుజాత ,శ్రీమతి పద్మావతి, శ్రీమతి శారద ,శ్రీమతి జయ కుమారి, శ్రీమతి ఝాన్సీ ,శ్రీ రత్తయ్య మరియు శ్రీ సోమల నాయక్ కి తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వివిధ ప్రాంతాలకు ఇటీవల జరిగిన బదిలీలలో బదిలీ చేయబడినారు వారి యొక్క సేవలను గుర్తు చేస్తూ వైద్యాధికారి మరియు సిబ్బంది మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ అనేది తప్పనిసరి అని కానీ వారి పని చేసిన సమయంలో తమ తోటి సిబ్బందితో మరియు ప్రజలతో కలిసిమెలిసి పనిచేసినప్పుడే వారి సేవలకు గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ డాక్టర్ అల్తాఫ్ ,డాక్టర్ శ్రీకాంత్ , మహేష్ , గోపి , శిరీష, శ్రీను సి హెచ్ ఓ భాస్కర్ సూపర్వైజర్లు పెద్ద పుల్లయ్య కమల భద్రమ్మ ఝాన్సీ లక్ష్మి,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొని బదిలీపై వెళ్లిన సిబ్బందిని సత్కరించారు.

# హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు13/అక్ష రంన్యూస్: బంగ్లాదేశ్ లో హిందువులపై జ రుగుతున్న దాడులను ఖండిస్తూ బంగ్లాదేశ్ హిందువులకు మద్దతుగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోమంగళవారంసాయంత్రంహిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా శాంతియుతంగా భారీర్యాలీ ని ర్వహించారు శ్రీశ్రీశ్రీ ముత్యాల పోచమ్మ ఆ లయం నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ కొ నసాగి గాంధీ చౌక్ వద్ద మానవహారంగా ఏ ర్పడి నినాదాలు చేస్తూ బంగ్లాదేశ్ లో మై నార్టీలైన హిందువులపైజరుగుతున్న దాడు లను వారు తీవ్రంగా ఖండించారు

# సెస్ కార్యాలయం ముందు రైతుల ధర్నా



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఆగస్టు13 (అక్షరం న్యూస్)

అక్రమ విద్యుత్ కనెక్షన్లతో ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయి పంట పొలాలు ఎండిపోతున్నాయని గంభీరావుపేట చెస్ కార్యాలయం ముందు లింగన్నపేట తండా రైతులు నిరసన వ్యక్తం చేశారు అసలే వర్షాలు సరిగా పడకపోవడంతో సతమవుతున్న రైతులకు ఇదో సమస్యగా మారింది ట్రాన్స్ఫార్మర్లు ఎక్కువ లోడ్ కావడం వలన మోటార్లకు విద్యుత్ సరిపోక పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు సెస్ అధికారులు రైతులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు తక్షణమే సమస్య పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలోఅక్కి మహిపాల్,అప్పరవెల్లి నారాయణ,లిబియా నాయక్,కైలాసం లాల్ సింగ్.ఇస్లావత్ రవి.లింబా పంతుల్య. లాల్ సింగ్,మోహన్.భాస్కర్. తదితరులు పాల్గొన్నారు

# బిల్లుపాడు లో రేణుక చౌదరి జన్మదిన వేడుకలు.

## కేక్ కట్ చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దీవెల కృష్ణయ్య



ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 13 (అక్షరంన్యూస్)

రాజ్యసభ సభ్యురాలు మాజీ కేంద్ర మంత్రివర్యులు, డైనమిక్ లీడర్ రేణుక

చౌదరి జన్మదినం పురస్కరించుకొని బిల్లిపాడు గ్రామంలోని జడ్పీ పి ఎస్ హై స్కూల్ లో, యుపిఎస్ గవర్నమెంట్ పాఠశాలలో వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అయిన దీవెల కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కాంగ్రెస్ నాయకులు ఇంజ%శీ% వెంకటరావు, భూషణం, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల పండగ రుణమాఫీ పై హర్షం వ్యక్తం చేసిన ఖమ్మం జిల్లాకాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి..



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 13 (అక్షరంన్యూస్)

వైరాలో జరగబోయే భారీ బహిరంగ సభకు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు, మట్టా రాగమయి దయానంద్,ఆదేశాలు మేరకు, తల్లాడ మండలం నుంచి భారీగా ప్రజానీకంతరలి వెళ్లాలని, ఖమ్మం జిల్లా,కాంగ్రెస్ పార్టీ,యువజన నాయకులు, అడపా అనిల్ పిలుపునిచ్చారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని,మాట ఇస్తే మడమ తిప్పనిపార్టీ అని,రైతు పక్షపాతి పార్టీ అనిసంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రైతాంగానికి గత పది సంవత్సరాలుగా, అప్పటి టిఆర్ఎస్ పార్టీ,చేయలేని రైతు రుణమాఫీ,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన కొద్దికాలంలోనే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతాంగానికి సరికొత్త ఆలోచనవిధంగా, రుణమాఫీ ప్రకటించడంఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, హర్షం వ్యక్తం చేశారు, తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ పార్టీకి ఎంతోరుణపడిఉందని, ఒక రైతు బిడ్డగా, కాంగ్రెస్ పార్టీలో పని చేయటంనా అదృష్టంగా భావిస్తున్నాను అని తెలియజేయడం జరిగింది, జరగబోయే అటువంటి భారీబహిరంగ సభకు వేలాదిగా తల్లాడ మండల ప్రజానికంభారీగా తరలివెళ్లాలని పిలుపునిచ్చారు.

# నేటి యువత ఆడంబరాలకు పోకుండా ఆదర్శంగా వివాహాలు చేసుకోవాలి..



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 13 (అక్షరంన్యూస్)

సమాజంలో కులం మతం పోవాలంటే

ఆదర్శ వివాహాలు ఒక మార్గమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పుచ్చలపల్లి సుందరయ్య చెప్పారని, ఆ మార్గంలో యువత నడవాలని బివికే జనరల్ మేనేజర్ వై. శ్రీనివాసరావు అన్నారు.భారత ప్రజాతంత్ర యోజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చేగువేరా ఆదర్శ వివాహం వేదిక ద్వారా మంగళవారం సుందరయ్య భవనంలో " శ్రీకాంత్- కుసుమల "ఆదర్శ వివాహాన్ని నవీన్ అధ్యక్షతన బి వి కే జనరల్ మేనేజర్ వైస్ శ్రీనివాసరావు ఆచార్యులుగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీవీకే జనరల్ మేనేజర్ వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో కులం మతం పోవాలంటే ఆదర్శ వివాహాలకు మార్గమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఐద్వా

జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి మాట్లాడుతూ

నేటి యువత ఆడంబరాలకు పోయి లక్షల రూపాయలు పిల్లల కోసం ఖర్చు చేస్తున్నారని, దానివల్ల అప్పుల భారం పెరుగుతుంది తప్ప ఉపయోగం లేదని అందుకే నిరారంబరంగా ఆదర్శవాలు చేసుకోవాలని నేటి యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గిరిజన

సంఘం రాష్ట్ర నాయకులు శ్రీరామ్ నాయక్,జిల్లా కార్యదర్శి భూక్య వీరభద్రంలు మాట్లాడుతూ తల్లిదండ్రులను ఒప్పించి ప్రేమ వివాహాలు చేసుకోవాలని, అదే నిజమైన విజయమని ఆయన ఈ సందర్భంగా వారు అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రేమను అంగీకరించాలని పరువు పేరుతో వాళ్ళ జీవితాలతో ఆటలు ఆడొద్దు అని వారు అన్నారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ .బషీరుద్దీన్ మాట్లాడుతూ కులం మతం ప్రాంతం జాతీయ నీతి పరువు పేరుతో నిజమైన ప్రేమకు అడ్డంగా వస్తే డివైఎఫ్ఐ

అండగా ఆయన ఈ సందర్భంగా అన్నారు.

ఈ వివాహ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సత్తెనపల్లి నరేష్, కూరపాటి శ్రీను, కొంగర నవీన్, శీలం వీరబాబు,పవన్, ఐద్వా నాయకురాలు మెరుగు రమణ,బేగం, భాగం అజిత, రజిత, సుగుణమ్మ, నారాయణ, రమణ, సురేష్, తో పాటుగా పెళ్ళికొడుకు పెళ్ళికూతురు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన చూసి ఓర్వలేక విమర్శలా..?

**పొన్నం పై విమర్శలు తగదు**

**కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్**



హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 13(అక్షరం న్యూస్):

రైతు రుణమాఫీ చేస్తుంటే ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై, పొన్నం ప్రభాకర్ పై చేసిన ఆరోపణలను ఖండించారు. హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడితే, మంత్రి పై సుదర్శన్ రెడ్డి అహంకారంతో మాట్లాడడం మంచిదికాదన్నారు. కాంగ్రెస్ పార్టీని అవినీతి అనే ముందు ఢిల్లీ మద్యం కేసులో కెసిఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత అరెస్టై ఇప్పటికే జైల్లో ఉన్న విషయం సుదర్శన్ రెడ్డికి కనపడట్లేదా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా పాలన అందిస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. 2 లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ చేసి ఇప్పుడు తోక ముడుస్తున్నాడని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ప్రతి అవినీతి కుంభకోణంలో హరీష్ రావు పాత్ర ఉందని ఆరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా ఆంధ్ర ఎంపీలతో చేసిన పోరాటం తెలంగాణ ప్రజలే కాకుండా దేశవ్యాప్తంగా అందరికీ తెలుసన్నారు.అలాంటి పొన్నం ప్రభాకర్ పై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. రైతు రుణమాఫీ విజయవంతంగా కొనసాగుతుందని ఆగస్టు 15 న మూడో విడత కూడా పూర్తవుతుందని, అప్పుడు బిఆర్ఎస్ నాయకుల ఉనికి ప్రశ్నార్థకం అవుతుందనే అయోమయంలో మాట్లాడుతున్నారని అన్నారు.

బ్యాంక్ అకౌంట్ లో ఆధార్ కార్డుల విషయంలో సాంకేతిక సమస్యలు ఉన్న వాటి గురించి కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందని, ఆ విషయాన్ని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ నిర్వహణ సరిగా చేయకపోవడమే కాకుండా ఆ శాఖలో అవినీతికి అవకాశాలు కల్పిస్తూ సుమారు రూ.50 వేల కోట్ల వరకు అప్పులు చేసిన విషయం బిఆర్ఎస్ నాయకులు మర్చిపోతున్నారని దుయ్యబట్టారు. ఆర్టీసీ స్థలాల లీజు పేరిట బిఆర్ఎస్ నాయకులు దశాబ్దాల వరకు లీజు దక్కించుకున్న విషయం ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విషయంలో బయటపడిన నేటికి మేకపోతు గంభీర్యం ప్రదర్శిస్తుండడం వారికే చెల్లుతుందని అన్నారు.

# ఖబడ్దార్ హరీష్ ..బమ్మిడి శ్రీనివాస్ యాదవ్..

ఖమ్మం/తల్లాడ ఆగస్టు 13 (అక్షరంన్యూస్)

రాజకీయాలలో మచ్చలేనీ మహానాయకుడు

మా తుమ్మల నాగేశ్వరరావు తన 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో తనకోసం తన స్వార్థం కోసం తన కుటుంబం కోసం ఏనాడు ఆలోచించని వ్యక్తి మా తుమ్మల, అలాంటి వ్యక్తి పట్ల నువ్వు చేసిన విమర్శలు నీ రాజకీయ భేలతనానికి నిదర్శనం. తన రాజకీయ జీవితంలో నీలాంటి నాయకులని ఎంతోమందిని చూసి ఉంటారు. మరెంతో మందిని నీకంటే గొప్ప నాయకులుగా తయారు చేసిన వ్యక్తి మా తుమ్మల అలాంటి వ్యక్తి పట్ల నువ్వు చేసిన విమర్శ ఆకాశం మీద ఉమ్ము వేసిన చందంగా ఉంటుంది. విమర్శించే ముందు వెనకా ముందు చూసుకో హరీష్... నువ్వు, నీ మామ, నీ బామ్మర్ది కలిసి తెలంగాణా ఉద్యమాన్ని అడ్డం పెట్టుకొని

వేలకోట్ల రూపాయలు సంపాదించారు. ఇది జగమెరిగిన సత్యం, అందరికీ మీలాంటి అవినీతి చరిత్ర వుంటుందని అనుకోకండి... తాను నమ్మిన సిద్ధాంతం కోసం, పేద ప్రజల అభ్యున్నతి కోసం, ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధికి పాటుబడిన నిత్య కృషీవలుడు తుమ్మల నాగేశ్వరరావు. ఏ మాత్రం క్యారెక్టర్ లేని నువ్వు ఆయన్ని విమర్శించే అంత వాడివా హరీష్ ఇంకోసారి తుమ్మల నాగేశ్వరరావు మీద మాట తుల్లితే ప్రజలే నీకు తగిన బుద్ధి చెప్తారు. నువ్వెంటో, నీ చరిత్రేంటి అనేది తొందర్లోనే బయట పెడతాం. హరీష్ ఖబడ్దార్ అని కాంగ్రెస్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు.

# వైరాలో ఘనంగా రాజ్యసభ సభ్యురాలుశ్రీమతి రేణుకా చౌదరి జన్మదిన వేడుకలు.



ఖమ్మం/వైరా ఆగస్టు 13 (అక్షరంన్యూస్)

వైరాలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు టి పి సి సి కార్యదర్శి కట్ల రంగారావు ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు వైరా ఎమ్మెల్యే మాలోతు.రామదాస్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని జన్మదిన కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాలోతు. రామదాసు నాయక్ మాట్లాడుతూ శ్రీమతి రేణుక చౌదరి భవిష్యత్తులో మరెన్నో పదవులు అనుభవించాలని వారి నాయకత్వంలో ఖమ్మం జిల్లా ఎంతో అభివృద్ధి చెందాలని వారు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ జన్మ దిన వేడుకల్లో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్. నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా. రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదిల. హరినాథ్ దాసరి దానియేలు, దొడ్డ పుల్లయ్య, మచ్చ బుజ్జి, బీడీకే రత్నం,మిట్టపల్లి నాగేశ్వరరావు, కట్ల సంతోష్, కోసూరి శ్రీనివాసు,ధర్నా రాజశేఖర్, బోళ్ళ గంగారావు, పనితీ. సైదులు, పనితీ. శ్రీను.కొప్పు రావురి శబరినాథ్, మల్లు రామకృష్ణ, రేచర్ల నాగేశ్వరరావు, వెంపటి రంగారావు, మట్టూరి కృష్ణారావు, రేచర్ల రాముడు, గుత్తికొండ వీరబాబు,కర్నాటి

హనుమంతరావు, సూర్యదేవర శ్రీధర్,నంద్రు నాగరాజు, గుడిపూడి సురేష్ పమ్మి. అశోక్, సయ్యద్. అన్వర్ పాషా, పుల్లం.రాజు, కొల్లి రమేష్, మట్టూరి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వర్లు, పోటు మధు, కొమరనేని కిరణ్, వీరంశెట్టి సీతారాములు, గొల్లపూడి కృష్ణారావు, గరిడేపల్లి కిషోర్, ఎస్కే మోసిన్, ఎస్ కే నజీర్, తెల్లగారపు సురేష్, బండ్ల కృష్ణ, పటాన్ సల్మాన్ ఖాన్. వైరా మండల సోషల్ మీడియా కన్వీనర్ కంభంపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనతోనే బీసీల సమస్యలకు పరిష్కారం..



జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాసరావు

ఖమ్మం/తల్లాడ ఆగస్టు 13 (అక్షరంన్యూస్)

దేశంలో ఆర్థిక అసమానతలు పోవాలన్న, అట్టడుగు వర్గాల జీవితాలను అభివృద్ధి మార్గంలోకి తేవాలన్న దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించడం ఒక్కటే మార్గమని బీసీ సంఘాల నాయకులు అన్నారు మంగళవారం నాడు స్థానిక ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్లో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ముందు జూలూరు గౌరీ శంకర్ రచించిన మా వాటా మాకే అనే పుస్తకాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మరియు ఆర్. జె. సి కృష్ణ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి, లిక్కి కృష్ణారావు లు బీసీ మేధావులతో కలిసి పుస్తకనీ ఆవిష్కరణ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల ముందే బిసి జనగణనలో కులాలు వారిగా లెక్కలు తీసి ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లోకి పోవాలని దాని ద్వారా మాత్రమే బీసీ నాయకత్వానికి న్యాయం జరుగుతుందని వారు తెలిపారు. గత పార్టీలు ఉన్న రిజర్వేషన్లు తగ్గించి బీసీలపై వివక్ష చూపించాయని అదే మార్గంలో కాంగ్రెస్ పార్టీ కూడా ముందుకు పోతే నష్టం తప్పదని వారు తెలిపారు. త్వరలో చేపట్టబోయే నామినేటెడ్ పదవులలో బీసీలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి సుగుణ, బొడ్డు కృష్ణ , బట్టు బాలకృష్ణ, మోడేపల్లి వెంకటాచారి, కర్రీ కమలాకర్, బలుసుపాటి కరుణి తేజ, పుల్లాచారి, ఉమామహేశ్వర చారి అద్దంకి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ అవకాశాన్ని ఉపయోగించుకోండి..

**ప్రమాద బీమా చెక్కులు పంపిణీ..**




వి వీరభద్ర స్వామి ఎస్పీ ఖమ్మం

ఖమ్మం/తల్లాడ ఆగస్టు 13 (అక్షరంన్యూస్)

ఇన్సూరెన్స్ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని సూపర్డెంట్ ఆఫ్ పోస్ట్ వి వీరభద్రస్వామి అన్నారు. కల్లూరు పట్టణంలో ఉన్న పోస్ట్ ఆఫీస్ నందు పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల బిపిఎంల సమావేశం ఎం ఓ ఖమ్మంపాటి రాజా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సూపరిండెంట్ ఆఫ్ పోస్ట్ వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లంకపల్లి గ్రామానికి చెందిన రాచూరి శ్రీనివాసరావు పోస్టల్ డిపార్ట్మెంట్ నందు టాటా ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు.ఇటీవల కాలంలో ప్రమాదంలో మరణించడంతో కుటుంబ సభ్యులు జక్కుల మానస కు 10 లక్షల చెక్కును సూపర్డెంట్ ఆఫ్ పోస్ట్ వి వీరభద్ర స్వామి, ఐపిపిబి జిల్లా మేనేజర్ రాజేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 60 వేల మందికి ఇన్సూరెన్స్ చేయడం జరిగిందని తెలిపారు. ఇన్సూరెన్స్ చేయించుకున్న వారిలో ప్రమాదవశాత్తు చనిపోయిన 23 మందికి క్లైములు చెల్లించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు బీమా పాలసీ తీసుకొని కుటుంబానికి భరోసా కల్పించాలని కోరారు. ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ భద్రత అవసరమని, తక్కువ ప్రీమియం ఎక్కువ సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఒక్కొక్కరు ఐదు కంపెనీల ద్వారా ఇన్సూరెన్స్ చేయించుకున్న ప్రమాదంలో చనిపోతే అన్ని కంపెనీల నుండి క్లెయిమ్స్ ఇప్పించడం జరుగుతుందన్నారు.కల్లూరు పోస్ట్ ఆఫీస్ నందు 399 రూపాయలతో కాకాటి ధనమ్మ టాటా పాలసీ తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆమెకు వచ్చిన ఇన్సూరెన్స్ చెక్కును తన భర్తకు అందజేశారు. పోస్ట్ ఆఫీస్ నందు ప్రస్తుతం 320 రూపాయలకు ఐదు లక్షలు, 549 రూపాయలుతో 10 లక్షలు ఇన్సూరెన్స్ ,749 రూపాయలకు 15 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యము ఉన్నదని తెలిపారు. ప్రతి ఒక్కరూ పోస్ట్ ఆఫీస్ నందు

%ూూూ ±ూ+ జూశీశ్రీఅఎ% తో పాటు ఇంకా 4 కంపెనీల నుండి పాలసీలు తీసుకోవడం మంచి భరోసానిస్తుందని తెలిపారు. ఎవరైనా ఈ పాలసీని తీసుకోవాలని అనుకున్నట్లయితే ఎక్కడైనా పోస్ట్ ఆఫీస్ నందు సంప్రదించి పాలసీ తీసుకోవాలని కోరారు.గతంలో 399 రూపాయలతో పాలసీ చేయడం వలన ఆ కుటుంబాలకు 10 లక్షల రూపాయలు అందజేయడం జరిగిందని

అన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐపి జి రాజేష్,

ఎస్పిఎం ఎం.రామకృష్ణ, ఎంఓ లు ఖమ్మంపాటి రాజా, రాజేంద్రప్రసాద్, మూడు మండలాల తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి బంద్ ప్రశాంతం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ ఆగస్టు13/అక్ష రంన్యూస్:బంగ్లాదేశ్ లో హిందువులపై జరి గినదాడులకు ఆకృత్యాలకునిరసనగా హిం దూసం ఘాల పిలుపుమేరకు మంగళవారం ఎల్లారెడ్డిలో బంద్ ప్రశాంతంగా సంపూర్ణం గా జరిగిందిఅత్యవసరసేవలుమినహా హెూ టళ్లు కిరాణాషాప్ లు జనరల్ స్టోర్స్ బట్టల దుకాణాలు ప్రైవేట్ పాఠశాలల యాజమా న్యాలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నా రు పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు

# నూతన ప్రిన్సిపాల్ పి.సత్య ప్రసాద్ రాజు ను సన్మానం.. గురుకుల పేరెంట్స్




ఖమ్మం /తల్లాడ ఆగస్ట్ 13 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలోని బొమ్మ కళాశాల ప్రైవేట్ బిల్డింగ్ నందు నిర్వహిస్తున్న తిరుమలాయపాలెం గురుకుల పాఠశాల/కళాశాలలో నూతన ప్రిన్సిపల్ పి.సత్య ప్రసాద్ రాజు, నూతన అధ్యాపక బృందాన్ని మరియు ఉద్యోగులు అందరినీ గౌరవప్రదంగా పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుకుల విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పప్పుల వేణుగోపాల్ మరియు కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, సురేష్, రవి, అలాగే పాఠశాల వైస్ ప్రిన్సిపల్ బోస్ , మరియు కళాశాల ఉపాద్యాయులు పి. శ్రీనివాసరావు, మురళి మరియు విద్యార్థులు పాల్గొన్నారు .78 వ స్వాతంత్ర దినోత్సవం సంవత్సరాన్ని పురస్కరించుకొని పిడి, పిఈటి నిర్వహించే ఆటల పోటీలను, గురుకుల పాఠశాలలో మరియు కళాశాలలో కమిటీ సభ్యులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వారిని ఉత్సాహపరిచి,మంచి ఉత్సాహంతో దృఢ సంకల్పంతో విజయాలను అందుకునేందుకు వారికి ఉత్సాహాన్ని మరియు ప్రోత్సాహాన్ని తెలియజేశారు. విద్యార్థులు

చాలా ఉత్సాహంతో తమ యొక్క ఆటపాటలను అదేవిధంగా చదువు శ్రద్ధలను దీర్ఘ దృష్టితో నేర్చుకుంటామని వారు కమిటీ సభ్యులకి తెలియజేశారు, అంతేకాకుండా ఈ ఆగస్టు 15వ తారీకు ఎక్కువ బహుమతులు పొందేందుకు కష్టపడతామని వారు తెలియజేసారు. పాఠశాల సమస్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్ రెడ్డిని కలిసి వివరించారు. సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ వివరణను కోరారు. త్వరలో వారికి గురుకుల సమస్యలపై

విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ సభ్యులు మరొక రోజు వారికి పూర్తి వివరాలతో మెమోరాండం ఇవ్వడం జరుగుతుందని పేరెంట్స్ కమిటీ చైర్మన్ పప్పుల.వేణుగోపాల్ తెలియజేశారు.

# ఘనంగా అబ్బు" బాయ్" జన్మదిన వేడుకలు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) ఆగస్టు 13 :మారు జోడు రాంబాబు యువసేన సభ్యుడు,రఘునాథపల్లి మండలంలో ని గబ్బేట గ్రామానికి ఎండి అబ్బు భాయ్ జన్మదిన వేడుకలు రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారంఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మారుజోడు రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో ముందుండాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో తాటికొండ వెంకటేష్ యాదవ్,గడ్డమీద కిరణ్ గౌడ్, బంధ కుమార్, వడ్లకొండ శివప్రసాద్, బొమ్మన భరత్,లక్ష్మీనారాయణ, ఎండి హర్షద్, నరసింహ నాయక్, రాజు తదిరులు పాల్గొన్నారు

# నామపూర్ లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరం ఏర్పాటు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -13(అక్షరం న్యూస్ )

ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ముస్తాబాద్ ఆయుష్ శాఖ వైద్యురాలు శశి ప్రభ ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరం ఏర్పటు చేశారు. ఈ సందర్భంగా వచ్చేవ్యాదులు వాటిగురించి తీసుకోవలసిన జాగ్రత్తలు గ్రామస్తులకు తెలియజేశారు. చర్మ రోగాలు, వాత వ్యాధులు, మూలవ్యాధి,గ్యాస్ట్రిక్, ప్రవాహిక, శ్వాసవ్యాధులకు సంబంధించి మందులు అందజేశారు. ఆయుర్వేద వైద్యానికి ఇటీవలకాలంలో రోగులు కూడా ప్రాధాన్యత ఇస్తున్నారని, ఆయుష్ ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు నయమౌతున్నట్లు తెలిపారుఅందరికి ఆరోగ్య కరదీపికలను అందజేశారు ఎవరికైనా అనారోగ్యం సోకితే మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆయుష్ ఆయుర్వేద డాక్టర్ను సంప్రదించి ఉచిత చికిత్స తో పాటు ఉచితంగా ఔషధాలు అందజేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. సుమారు వంద మందికి ఉచితంగా ఆయుర్వేద చికిత్సలు చేసి, వారివారి సంబంధించిన వ్యాధిని బట్టి ఆయుర్వేద ఔషధాలు అందజేశారు ఈ కార్యక్రమం లో వైద్య అధికారిని శశి ప్రభ, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ తిరుపతి, ఫార్మసిస్ట్ రాజేష్ , ప్రవీణ్ ఎం ఎల్ హెచ్ పి రజిత రమ్య ఏఎన్ఎం జలంధ్ర, ఆశా వర్కర్లు సంధ్య అనిత వనిత గంగవ్వ విజయ లక్ష్మయ్య స్థానిక పెద్దలు,ఆయుర్వేద సిబ్బంది పాల్గొన్నారు

# చింతల కన్నయ్యకు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నేత పరికిపల్లి శ్రీనివాస్...

ఖమ్మం/ వైరా ఆగస్టు 13( అక్షరంన్యూస్)



పెద్ద మునగాల గుండె పోటు తో మృతి చెందిన చింతల కన్నయ్య 75 సం.పార్థివ దేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను . ఆయన మాట్లాడుతూ అధైర్య పడవద్దు అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు గ్రామంలో యవరైన చని పోయినపుడు ఫ్రీజర్ బాక్స్ కోసం గంటల తరబడి ఎదురు చూడాల్సి వస్తుందని లక్ష రూపాయల తో ఫ్రిజర్ బాక్స్ దాతలు మందా పుల్లయ్య రాంబయమ్మ దంపతులు అడగాగానే అందచేశారు అని వారికి ప్రత్యక ధన్యవాదములు తెలుపుతూ గ్రామం లో ఎవరికి అవసరమైన ఉచితంగా ఇస్తామని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు కంచు బీరయ్య చింతల మల్లయ్య రాంబాబు గజ్జల కృష్ణ మురళి సవళ్ళ నారిశింహరావు గంగులు రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## కస్తూర్బా విద్యాలయంలో వైద్య శిబిరం




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -13(అక్షరం న్యూస్ )

మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల విద్యాలయంలో మంగళవారం పోతుగల్ వైద్య బృందం వైద్య శిబిరం నిర్వహించింది. ఈ సందర్భంగా మండల వైద్య అధికారిని బత్తుల గీతాంజలి . విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.హాస్టల్ పరిసరాలను పరిశీలించి వంటశాలను స్టోర్ రూమ్ లను, తరగతి గదులను డైనింగ్ కాళ్లు పరిశీలించారు అందజేసే మధ్యాహ్నం భోజన పదార్థాలను పరిశీలించారు పరిశుభ్రమైన నీరు కూరగాయలు వాడాలని సూచించారు.సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటిస్తూ, దోమల ద్వారా వ్యాప్తి చెందే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థినిలు వ్యక్తిగత పరిశుభ్రత తప్పకుండా పాటించాలని సూచించారు. అన్నం తినే ముందు చేతులను శుభ్రపరుచుకోవాలన్నారు. దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆతిసార వ్యాధి పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో రేణుక ఆస్పత్రి సిబ్బంది పాఠశాల ప్రత్యేక అధికారి శ్రీలత సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి..



బడ్జెట్ లో విద్యా, వైద్యానికి నిధులు పెంచాలి...

ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మేరుగు రమణ.

ఖమ్మం/ వైరా ఆగస్టు 13 (అక్షరంన్యూస్)

ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలు అన్నింటినీ వేంటనే అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో విద్యా, వైద్యానికి అధికంగా నిధులు పెంచాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మేరుగు రమణ డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా పట్టణ కమిటీ సమావేశం అధ్యక్షురాలు మచ్చా మణి అద్యక్షతన స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో జరిగింది. ఈ సందర్భంగా మేరుగు రమణ మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఎనిమిది నేలలు అవుతున్నా నేటికి ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. మహిళలకు ప్రతి నెలా 2,500 రూపాయలు పథకాన్ని వేంటనే ప్రారంభించాలని మహిళలకు తులం బంగారం, నూతన రేషన్ కార్డులు, నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ హాస్పిటల్లో డాక్టర్లు, అన్నిరకాల మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం మహిళల 33% రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత, చావా కళావతి, బత్తుల ప్రమీల, భూక్యా విజయ, తాటి కృష్ణ కుమారి, బందేల అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన అవసరం




ఎల్లారెడ్డి పట్టణ ఎస్ ఐ: బొజ్జ మహేష్

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు13/అక్ష రంన్యూస్: సైబర్ నేరలపట్ల విద్యార్థులు అ వగాహనకలిగి అప్రమత్తంగా ఉండాలని ఎ ల్లారెడ్డి పట్టణఎస్సై బొజ్జ మహేష్ అన్నారు మంగళవారం పట్టణ కేంద్రంలోనికస్తూర్బా విద్యాలయంలోసైబర్ నేరాలపట్లకళాబృం దం సభ్యులతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని లు ఫేస్ బుక్ ఇంస్టాగ్రామ్ వాట్సాప్ లాం టికి దూరంగాఉండాలని సూచించారు అప రిమితంగా ఇంటర్నెట్ వాడటం ఎక్కువైం దని అపరితంగా ఇంటర్నెట్ వాడుతున్న వారే ఎక్కువగా సైబర్ క్రైమ్ బారిన పడు తున్నారని అన్నారు విద్యార్థినిలు తమ ఫోటోలను అప్లోడ్ చేసినట్లయితే సైబర్ నే రగాళ్లు వాటిని మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయి ల్ చేసే అవకాశం ఉంటుందని అన్నారు సై బర్ క్రైమ్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా విద్యార్థినిలు మహిళలు తమ వివరాలు గోప్యంగా ఉం డేలా జాగ్రత్తగా తీసుకోవాలని సూచించా రు రోడ్డు భద్రత నియమాలు బాల్య వివా హాలు మానవ అక్రమ రవాణా నిర్మూలన డ్రగ్స్ మత్తు పదార్థాలపై విద్యార్థులు పూర్తి అవగాహన కల్పించారు ఆకతాయిలు ఎవ రైనా వేధిస్తే షీ టీం నెంబర్ 8712686094 కు కాల్ చేయాలని సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్1930 అత్యవసర పరిస్థితుల్లో 1 00108181నెంబర్లకు కాల్ చేయాలని సూ చించారు ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యు లు శ్రీనివాస్ సుప్రజ కళాబృందం సభ్యులు ప్రభాకర్ సాయిలు శేషారావు తదితరులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## వచ్చిన అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి..

**ఐటీడీఏ పీవో బి రాహుల్**

**విజయవంతమైన జాబ్ మేళా**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 13/ అక్షరం న్యూస్ : నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులు పై స్థాయి వరకు చదువుకొని ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా ప్రస్తుతం అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తనకు తాను జీవిస్తూ తన కుటుంబాన్ని తల్లిదండ్రులను పోషించుకొని ,అర్హత మేరకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చేవరకు జీవనోపాధికి వెసులుబాటు కల్పించుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఆయన పాల్గొని, వివిధ కంపెనీల నుండి వచ్చిన ప్రతినిధులు గిరిజన యువతి, యువకులకు అందిస్తున్న సలహాలు, సూచనలు సావధానంగా విన్న అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నతనంలో మన తల్లిదండ్రులు 10వ తరగతి వరకు చదువుతే నీ జీవితం బాగుపడిపోతుందని సలహా ఇచ్చేవారని, ఆ తర్వాత ఇంటర్మీడియట్ లో ఎంపీసీ తీసుకుంటే ఇంజనీరింగ్, బైపీసీ తీసుకుంటే డాక్టరు, అలాగే బీటెక్ డిగ్రీ కోర్సు చేసిన తర్వాత ఈ నాలుగు సంవత్సరాల కాలంలో అనుకున్న ఉద్యోగం సాధించుకోవచ్చనే ఆత్మవిశ్వాసం ప్రతి ఒక్కరికి కలుగుతుందని ఆయన అన్నారు. కానీ ప్రభుత్వ ఉద్యోగం అనేది ఈ పోటీ ప్రపంచంలో సాధించాలంటే ఎంతో శ్రమించాలని, అందుకు ప్రతి ఒక్కరూ మెగా జాబు మేళాలో వివిధ కంపెనీలలో అర్హత మేరకు ప్రైవేటు ఉద్యోగంలో చేరి పనులు చేసుకుంటూ, ప్రతిరోజు రెండు గంటల చొప్పున జనరల్ నాలెడ్జ్ కి సంబంధించిన అంశాలు చదువుకొని, నైపుణ్యాలు పెంచుకొని అనుకున్న ఉద్యోగం సాధించి జీవితంలో స్థిరపడాలని అన్నారు. జాబ్ మేళాలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా వివిధ కంపెనీలలో అవకాశం కల్పిస్తామని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ జాబ్ మేళాలో పాల్గొన్న కంపెనీ ప్రతినిధులు పిల్లల యొక్క ఫీడ్బ్యాక్ ను పరిశీలించి మాకు అందిస్తే రాబోయే రోజులలో గ్రూప్ వన్, గ్రూప్ టు, గ్రూప్ ఫోర్ సంబంధించిన కోర్సులకు నిష్ణాతులైన ఫ్యాకల్టీలను పెట్టి శిక్షణ అందిస్తామని అన్నారు. ఈ మెగా జాబు మేళాలో పాల్గొన్న గిరిజన యువతి, యువకులు తప్పనిసరిగా నచ్చిన కంపెనీలలో చేరి ఉద్యోగాలు చేసుకోవాలని, మిమ్మల్ని చూసి మీ తోటి వారు ఆదర్శంగా తీసుకునే విధంగా మీలో దాగి ఉన్న నైపుణ్యతను బాహ్య ప్రపంచానికి తెలిసే విధంగా చేసుకోవాలని అన్నారు. అనంతరం వివిధ కంపెనీల ప్రతినిధులు గిరిజన యువతి యువకులకు ఇస్తున్న సలహాలు సూచనలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ మరియు వివిధ కంపెనీల ప్రతినిధులు, గిరిజన యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీల్లో ఉన్నత విద్యలో మెరుగైన విద్య

**సహాయ, సహకారాలు అందిస్తామన్న సింగపూర్ యూనివర్సిటీ**

**హైదరాబాద్, ఆగస్టు 13 (** అక్షరం న్యూస్

ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యలో మెరుగైన విద్య, ర్యాంకింగ్స్, సంస్కరణల అమలుకు సహాయ, సహకారాలు అందిస్తామని నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ ప్రొఫెసర్ ఎం.వి.ఆర్.చౌదరి స్పష్టం చేశారు. ఏపీలో ఉన్నత విద్యారంగంలో సంస్కరణలకు తప్పకుండా తోర్పాటు అందిస్తామని విద్యా, ఐటీ శాఖ మంత్రి లోకేశ్‌కు ఆయన హామీ ఇచ్చారు. సోమవారం

రోజున నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ 2024లో ఏపీకి చెందిన 31 యూనివర్సిటీలు చోటు సంపాదించాయి. అయితే వీటిలో మరింత మెరుగైన విద్య అందించేందుకు ఎం.వి.ఆర్. చౌదరితో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాల పనితీరు మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై వారిద్దరూ కూలంకశంగా చర్చించారు. రీసెర్చ్, ఇన్నొవేషన్స్‌లో వెనకబడి ఉండటమే ఏపీలో ర్యాంకింగ్స్ తగ్గుదలకు కారణం అని ఆయన చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తేవడానికి అవసరమైన పాఠ్యాంశాల మార్పులు, ఇతర విధానాలను విశ్వవిద్యాలయాలతో పంచుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ప్రొఫెసర్ చౌదరి వెల్లడించారు. కార్యచరణ అమలుకు త్వరలోనే ప్రణాళిక రూపొందించనున్నట్లు మంత్రి లోకేశ్ చెప్పారు.

## ఎన్‌ఆర్‌ఐ డాక్టర్ ఇల్లు బేరంలో మోసం

**రంగంలోకి దిగిన నగర పోలీసులు**

**హైదరాబాద్, ఆగస్టు 13** అక్షరం న్యూస్

హైదరాబాద్‌లోని తన ఇల్లు విక్రయానికి పెట్టిన ఓ ఎన్‌ఆర్‌ఐ వైద్యురాలి బ్యాంకు ఖాతా లావాదేవీలను సైబర్ పోలీసులు నిలిపివేశారు. రూ.10 కోట్లకు సంబంధించి జరిగిన లావాదేవీల్లో సైబర్ మోసం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో నగరానికి వచ్చిన ఆమె జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమెరికాలో నివసించే డాక్టర్ బినోతి మార్తాండ్‌కు జూబ్లీహిల్స్ నందగిరిహిల్స్‌లో 334 చదరపు గజాల స్థలంలో ఇల్లు ఉంది. దీన్ని విక్రయించడానికి నిర్ణయించి వివరాలు ఇంటర్నెట్‌లో పెట్టారు. గురునాథ్ అనే రియల్‌ఎస్టేట్ ఏజెంట్‌ను కూడా నియమించుకున్నారు. అతని ద్వారా 2022లో షేక్ బషీర్ అలియాస్ బాబు అనే వ్యక్తి ఆమెను వాట్సప్‌లో సంప్రదించారు. అయితే ఎలాంటి ఒప్పందానికి రాలేదు. తాజాగా ఈ ఏడాది జులైలో బషీర్ ఆమెకు ఫోన్‌చేసి.. రూ.12.5 కోట్లకు ఒప్పందం చేసుకోగా మూడు విడతలుగా రూ.11 కోట్లు ఆమె సూచించిన ఖాతాకు బదిలీ చేశారు. మరో రూ.1.5 కోట్లు చెల్లించాల్సి ఉండగా.. టీడీఎస్‌కు డబ్బులు కట్టాల్సి ఉందని బషీర్ కోరడంతో ఆమె రూ.1,48,75,000 అతని ఖాతాలో వేశారు. ఈ క్రమంలో జులై 16న షేక్ బషీర్ ఆ ఇంటిని తన అధీనంలోకి తీసుకున్నారు. అయితే 19వ తేదీన ఊహించని రీతిలో ఎన్‌ఆర్‌ఐ ఖాతాను సైబర్ పోలీసులు సీజ్ చేశారు. ఈ చెల్లింపుల్లో సైబర్ మోసం జరిగిందంటూ ఖాతాను నిలిపివేసినట్లు పేర్కొన్నారు. దీంతో షాక్‌కు గురైన వైద్యురాలు వెంటనే బషీర్‌కు ఫోన్ చేశారు. స్పందించక పోవడంతో 28న తన కుమారుడు జాన్ మార్తాండ్‌తో ఆమె హైదరాబాద్‌కు వచ్చారు. ఇంటివద్దకు వెళ్లగా బషీర్‌కు చెందిన సెక్యూరిటీ సిబ్బంది కనిపించారు. అంతకుముందు ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను తొలగించి వేరేవి పెట్టినట్లు గుర్తించారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికుల మెరుపు సమ్మె..

**కార్మికుల సమ్మెకు నాయకత్వం వహించిన సిఐటియు..**

**కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించే వరకు సమ్మె విరమించేది లేదు.. ఏజే రమేష్.**

**కార్మికులకు మద్దతుగా నిలిచిన సిపిఐ ఎం నాయకత్వం.**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఆగస్టు 13/ అక్షరం న్యూస్ : ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు శానిటేషన్, పేషెంట్ కేర్ , సెక్యూరిటీ, ఇతర భాగాల్లో పని చేస్తున్న సుమారు 100 మంది కార్మికులు గత నాలుగు నెలలుగా వేతనాలు రావడం లేదని మంగళవారం మెరుపు సమ్మెకు పిలుపునిచ్చి విధులను బహిష్కరించి ఏరియా ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద బైఠాయించినారు. సమ్మె ప్రారంభానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సిఐటి యు,జిల్లా కార్యదర్శి ఏ జే రమేష్ సమ్మె శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ. భద్రాచలం ఏరియా హాస్పిటల్ చాలా ప్రాముఖ్యత కలిగినదని చుట్టుపక్కల నాలుగు రాష్ట్రాల నుంచి ప్రతి రోజు వందలాదిగా పేషెంట్లు వస్తుంటారని అటువంటి వారికి సేవలు చేస్తున్నటువంటి శానిటేషన్ సిబ్బంది మరియు పేషెంట్ కేర్ సిబ్బంది సెక్యూరిటీ గార్డ్స్ మరియు వివిధ భాగాల్లో పని చేస్తున్న కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై అనేకసార్లు స్థానిక ఎమ్మెల్యే మరియు ఆసుపత్రి సూపర్డెంట్ దృష్టికి ఆఖరికి కమీషనర్ దృష్టికి కూడా తీసుకెళ్లి వినతి పత్రాలు ఇచ్చి మా వేతనాలను ఇవ్వాలని చెప్పి కోరగా వెంటనే మేము ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చినటువంటి అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గాని మమ్మల్ని పట్టించుకోకపోవడం లేదని అన్నారు. కార్మికుల వేతనాల సమస్య పరిష్కారం కానీ ఫలితంగా కడుపు మంటతో ఆకలి మంటతో మెరుపు సమ్మెకు కార్మికులు దిగినారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు మాటలకే పరిమితం కాకుండా చేతలలో ఆచరించి చూపించాలని వెంటనే కార్మికులకు రావలసిన నాలుగు నెలల వేతనాలు వారి వ్యక్తిగత ఎకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ గతంలో ఇక్కడ పనిచేసిన ప్రజాప్రతినిధులైన స్థానిక ఎమ్మెల్యేలుగా పనిచేసిన కుంజా బుజ్జి సున్నం రాజయ్య ఎంపీగా పనిచేసిన డాక్టర్ మి డియం బాబురావు లు ఎన్నో పోరాటాలు చేసి 30 పడకలుగా ఉన్న ఆసుపత్రిని 200 పడగలకి పెంచడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే అనేక కోట్ల రూపాయలు ఎక్విప్మెంట్ కూడా సమకూర్చినారని కానీ అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శనివున్నట్టు అన్ని సౌకర్యాలు ఉన్న దానికి తగిన సిబ్బంది డాక్టర్లు, నర్సులు లేరని ఆరోపించారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నాలుగు రాష్ట్రాలకు సరిహద్దున ఉన్నందున ఆంధ్రప్రదేశ్ , ఒరిస్సా, ఛత్తీస్గడ్, తెలంగాణ, లాంటి మారుమూల ఆదివాసి ప్రాంతాల నుంచి అనేకమంది పేద గిరిజనులు గిరిజనేతలు నిత్యం వందలాదిమంది ఈ ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించు కుంటున్నారని నేడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇదే కార్మికుల దీక్షా శిబిరాలకు వచ్చి మేము అధికారంలోకి వస్తే మీ వేతనాలు కనీస వేతనం 26,000 చేస్తామని మీ పెండింగ్ వేతనాలన్నీ విడుదల చేస్తామని చెప్పి హామీ ఇచ్చి ఈ ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతున్న ఇంతవరకు ఎక్కడ చేసిన గొంగళి అక్కడే ఉన్న సందర్భంగా ఉన్నదని అన్నారు. నాలుగు నెలలుగా కార్మికులకు వేతనాలు లేకపోతే ఏ విధంగా వారు బతకాలని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు గాని ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చెయ్యాలని అదేవిధంగా సరిపోను డాక్టర్లను సమకూర్చి ఇతర అన్ని రకాల సిబ్బందిని కూడా సమకూర్చాలని నర్సారెడ్డి డిమాండ్ చేశారు. కార్మికుల మెరుపు సమ్మెకు సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మద్దతు తెలపగా ఆ పార్టీ నాయకత్వం కార్మికులకు అండగా నిలిచారు ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు బి శరత్ బాబు ,వై వి రామారావు ,పి సంతోష్, నాగరాజు, జి లక్ష్మణ్, అప్పారి రాము ,హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమాదేవి, వరలక్ష్మి, రమణమ్మ, నరసింహారావు ,రమేష్, నాగరాజు, నిర్మల, భాస్కర్, గీత, నరేందర్,మెహబూబ్ కార్మికులందరూ సమ్మెలో పాల్గొన్నారు

# ఆర్థిక అభివృద్ధి పేరుతో వంచన

## ఆదానీ వ్యవహారంపై నోరుమెదపని నేతలు

## పదేళ్లుగా తీవ్ర ఆర్థిక ఒడిదుడుకుల్లో జనం

న్యూఢిల్లీ,ఆగస్ట్13( అక్షరం న్యూస్ :

: వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగించారు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. ఆదానీ, అంబానీల సేవలె మునిగిపోయారనన్న విమర్శలు బలపడుతున్నాయి. తాజాగా ఆదానీ, సెబీ వ్యవహారంపై దుమారం రేగుతోంది. జెపిసి విచారణకు విపక్షాలు డిమాండ చేస్తున్నాయి. అయితే ఈ వ్యవహారాన్ని పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. వికసిత భారత్ పేరుతో పంద్రాగస్ట్ వేడుకలుకు ప్రధాని మోడీ సిద్దం అవుతున్నారు. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నా మంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు.

సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేదని,కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని బడ్జెట్‌లో చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు

ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధం లోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ద అబద్దం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది.

# కాకినాడ పోర్టు అడ్డాగా అక్రమంగా బియ్యం తరలింపు

**తనిఖీల్లో 26వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని స్వాధీనం**

**నోటీసులు ఇచ్చి బాధ్యులను అరెస్ట్ చేయిస్తాం**

**ఎంతటి వారైనా వదలబోమన్న మంత్రి నాదెండ్ల**




కాకినాడ,ఆగస్ట్13 అక్షరం న్యూస్ :

పౌరసరఫరాల శాఖను పూర్తిగా ప్రక్షాళన చేస్తామని ఎపి పౌరసరఫరాల శాఖ మంత్రి మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వైకాపా పాలనలో ఓ కుటుంబం కాకినాడ పోర్టును అడ్డాగా మార్చుకొని, రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. కాకినాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్‌లో నిర్వహించిన తనిఖీల్లో 26వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. రేషన్ బియ్యం అక్రమాల కేసులో విచారణ కొలిక్కి వచ్చిందని తెలిపారు. ఈ కేసులో ఎంతటి వారున్నా వదిలే ప్రసక్తే లేదని, చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాకినాడ పోర్టు ఏర్పాటు చేసింది ఓ కుటుంబం కోసం కాదు.. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కోసం. ఈ ప్రాంతానికి పెట్టుబడులు రావాలన్న ఉద్దేశంతోనే పోర్టును ఏర్పాటు చేశారు. కానీ, గత ఐదేళ్లలో ఇక్కడికి ఇతరులెవరూ రాకుండా వైకాపా నేతలు హుకుం జారీ చేసి, అక్రమాలకు పాల్పడ్డారు. మీడియా ప్రతినిధులకు అనుమతి లేకుండా చేశారు. ఇక్కడి రేషన్ బియ్యాన్ని.. నూకలు, ఉప్పుడు బియ్యం పేరుతో రీ ప్యాకింగ్ చేసి విదేశాలకు ఎగుమతి చేశారు. అక్రమాలకు పాల్పడిన వారెవ్వరినీ వదలం.. చట్టప్రకారం కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకుంటాం. త్వరలోనే 41ఏ ద్వారా నోటీసులిచ్చి అరెస్టు చేస్తాం. కాకినాడ పోర్టులో పని చేస్తున్న ఉద్యోగులు, హమాలీల సమస్యలను పరిష్కరిస్తాం‘ అని నాదెండ్ల తెలిపారు. అక్రమ రేషన్ బియ్యం రవాణా కాకినాడ పోర్టు ద్వారా జరిగిందని ఈ వ్యవహారంలో త్వరలో అరెస్టులుంటాయని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఉభయ గోదావరి జిల్లాల పర్యటనలో భాగంగా మంగళవారం కాకినాడలో మంత్రి మనోహర్ పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పౌరఫరాలశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ విలేకరులతో మాట్లాడుతూ త్వరలోనే 41ఎ నిబంధన కింద నోటీసులు ఇచ్చి రేషన్ బియ్యం అక్రమ తరలింపు చేసిన వారిని అరెస్టు చేస్తామన్నారు. ఇప్పటికే 6ఎ కింద నోటీసులు ఇచ్చి క్రిమినల్ కేసులను వారిపై నమోదు చేశామన్నారు. కాకినాడ పోర్టును రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డాగా మార్చుకుని ఊహించని విధంగా గత ప్రభుత్వంలో రేషన్ బియ్యం అక్రమ తరలింపు జరిగిందని తెలిపారు. ఈ వ్యవహారమంతా ఒకే కుటుంబం కనుసన్నల్లోనే కార్యకలాపాలు నడిచాయని మంత్రి ఆరోపించారు. అనధికార కార్యక్రమాలు ఆగాలని ప్రభుత్వం భావిస్తుందని అందువల్ల చెక్ పోస్ట్ దగ్గర ఇబ్బందులు లేకుండా అదనపు సిబ్బందిని కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అవసరం అయితే మరిన్ని చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశం అనంతరం పోర్టులో జరిగే కార్యక్రమాలను సందర్శించేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు), పౌర సరఫరాలశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబి వలలో రంగారెడ్డి జాయింట్ కలెక్టర్

**లంచం తీసుకుంటుండగా పట్టివేత**



**హైదరాబాద్, ఆగస్టు 13** అక్షరం న్యూస్ :)

రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ భూపాల్‌రెడ్డి ఏసీబీకి చిక్కారు. ఆయనతో పాటు కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ మదన్‌మోహన్‌రెడ్డి కూడా పట్టుబడ్డారు. ధరణి పోర్టల్‌లో నిషేధిత జాబితా నుంచి భూమి తొలగింపునకు జాయింట్ కలెక్టర్ రూ.8 లక్షల లంచం డిమాండ్ చేశారు. డబ్బును సీనియర్ అసిస్టెంట్ ద్వారా జేసీ తీసుకున్నారు. ఈ క్రమంలో ఏసీబీ అధికారులు దాడి చేసి జేసీ, సీనియర్ అసిస్టెంట్‌ను పట్టుకున్నారు. మరోవైపు నాగోల్‌లోని జేసీ భూపాల్‌రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారుల సోదాలు చేపట్టారు. ఇంటిలో రూ.16లక్షల నగదు, కీలకపత్రాలను స్వాధీనం చేసుకున్నారు. లంచం తీసుకునే అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఏసీబీ నుంచి తప్పించుకోలేరని ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ అన్నారు. జాయింట్ కలెక్టర్, సీనియర్ అసిస్టెంట్లను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. వీరిని పట్టుకోవడానికి ఏసీబీ బృందం సోమవారం రాత్రి ఎంతో చాకచక్యంగా పని చేసిందని కొనియాడారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ వ్యక్తి

**టెక్నాలజీ సాయంతో గుర్తించి ఆస్పత్రిలో చేర్చిన పోలీసులు**

హైదరాబాద్,ఆగస్ట్13 అక్షరం న్యూస్ :: ఆత్మహత్యకు యత్నించిన ఓ వ్యక్తిని పోలీసులు కాపాడారు. టెక్నాలజీ సాయంతో గంట వ్యవధిలోనే కేసును ఛేదించారు. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని బీరప్పనగర్‌కు చెందిన మాలంపాక బాబీ (28) ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం డ్యూటీకి వెళ్తున్నానంటూ ఇంటి నుంచి బయటకు వచ్చాడు. అనంతరం తన బావమరిదికి ఫోన్ చేశాడు. తాను చనిపోతున్నానంటూ చెప్పి ఫోన్ స్విచాఫ్ చేశాడు. కుటుంబసభ్యులు ఆయనకు తెలిసిన వారిని సంప్రదించినా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన జగద్గిరిగుట్ట సీఐ క్రాంతికుమార్.. బాబీ మొబైల్ సిగ్నల్స్‌ను ట్రేస్ చేశారు. సికింద్రాబాద్‌లోని మహంకాళి ఏరియాలో ఉన్నట్లు గుర్తించి వెంటనే సిబ్బందిని అక్కడికి పంపించారు. ఓ లాడ్జిలో ఉన్నట్లు గుర్తించి అక్కడికి వెళ్లగా అప్పటికే బాబీ దోమల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు గమనించారు. వెంటనే గాంధీ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించడంతో ప్రాణాపాయం తప్పింది. అనంతరం అతడిని కుటుంబసభ్యులకు అప్పగించారు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి టెక్నాలజీ సహకారంతో నిండు ప్రాణం కాపాడటంలో చాకచక్యంగా వ్యవహరించిన జగద్గిరిగుట్ట సిబ్బందిని పోలీసు ఉన్నతాధికారులు, సీఐ క్రాంతి కుమార్ అభినందించారు.

## అగ్రిగోల్డ్ భూముల విషయంలో అవకతవకలు

**సీఐడీ అటాచ్‌మెంట్‌లో అగ్రిగోల్డ్ ఆస్తులు**

**ఏసీబీ అడిషినల్ ఎస్పీ సౌమ్యలత వెల్లడి**

అమరావతి,ఆగస్ట్13( అక్షరం న్యూస్ :

అగ్రిగోల్డ్ భూముల విషయంలో అవకతవకలు జరిగాయని ఏసీబీ అడిషినల్ ఎస్పీ సౌమ్యలత తెలిపారు. ఈ కేసులో జోగి రాజీవ్, మండల సర్వేయర్ రమేష్‌లను అరెస్టు చేశామని తెలిపారు. అగ్రిగోల్డ్ ఆస్తులు సీఐడీ అటాచ్‌మెంట్‌లో ఉన్నాయని, ఆ భూముల సర్వే నెంబర్‌ను మార్చారన్నారు. సీఐడీ అధికారుల నివేదికను కూడా తెప్పిస్తున్నట్టు వెల్లడించారు. పీసీ యాక్ట్ కింద కేసులు నమోదు చేశామని, ప్రభుత్వ అధికారులు ఈ కేసులో దోషులుగా ఉన్నారని చెప్పారు. అందుకే తమ విచారణ వేరుగా సాగిస్తున్నట్టు తెలిపారు. సీఐడీ, ఏసీబీ అధికారుల విచారణ నివేదికలను ఉన్నతాధికారు

లకు వివరిస్తామన్నారు. తమ దర్యాప్తులో ఐదుగురు పేర్లు ఉన్నాయని, విచారణలో మరి కొన్ని పేర్లు రావొచ్చన్నారు. జోగి రమేష్ పాత్రపై విచారణ జరుగుతోందని, ఆయన ప్రమేయంపై నిర్ధారణ అయితే కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు. 87 సర్వే నెంబరులో ఎలాంటి సబ్‌డివిజన్‌లు జరగలేదన్నారు. అవ్వా శేష నారాయణ ఫిర్యాదు మేరకు విచారణ ప్రారంభించామని, అక్రమ రిజిస్ట్రేషన్‌లు జరిగాయని తేలాకే కేసు నమోదు చేశామని చెప్పారు. సర్వే నెంబర్ 88లో స్థలం కొని 87 సర్వే నెంబర్‌లో ఉందని మార్పు చేసుకున్నారని, ఇదంతా కుట్ర ప్రకారమే జరిగిందని వెల్లడించారు. గ్రామ, మండల సర్వేయర్లను మేనేజ్ చేశారన్నారు. సర్వేయర్ రమేష్, జోగి రాజీవ్‌లను కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

## అగ్రిగోల్డ్ భూముల కొనుగోలు వ్యవహారం

**జోగి రమేశ్ కుమారుడు జోగి రాజీవ్ తదితరుల అరెస్ట్**

**అగ్రిగోల్డ్ యాజమాన్యం ఫిర్యాదుతో కదిలిని ఎసిబి**

అమరావతి,ఆగస్ట్13 అక్షరం న్యూస్ : అగ్రిగోల్డ్ భూముల కొనుగోలు వ్యవహారం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ కుమారుడు జోగి రాజీవ్‌ను ఏసీబీ అధికారులు మంగళవారం అరెస్టు చేశారు. ఈ కేసులో ఆయన నిందితుడిగా ఉండడంతో అదుపులోకి తీసుకున్నారు. కాగా ఈ కేసులో కొందరు నిందితులు ఉన్నారు. 1. జోగి రాజీవ్, 2. జోగి సోదరుడు వెంకటేశ్వరరావు, 3. అడుసుమిల్లి మోహన రంగ దాసు, 4. వెంకట సీతామహాలక్ష్మి, 5. సర్వేయర్ దేదీప్య 6. మండల సర్వేయర్ రమేశ్, 7. డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, 8. విజయవాడ రూరల్ ఎమ్మార్వో జాహ్నవి, 9. విజయవాడ రిజిస్ట్రార్ నాగేశ్వరరావులు ఈ జాబితాలో ఉన్నారని అధికారులు తెలిపారు. కాగా మిగతా వారిని పోలీసులు త్వరలో విచారించే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ బండారం బహిర్గతమవుతోంది. ఏసీబీ మరిన్ని వివరాలు సేకరిస్తుండడంతో జోగి కుమారుడు మెడకు ఉచ్చు బిగిస్తోంది. కాగా విజయవాడ రూరల్ మండలంలోని అంబాపురంలో అగ్రిగోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంలో జోగి కుటుంబం అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆయన అక్రమాలపై ఏడాది క్రితం అగ్రిగోల్డ్ యాజమాన్యం ఫిర్యాదు చేసినప్పటికీ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు.

# చిత్రోదయం


## రిలీజ్‌కు రెడీ అవుతున్న సరిపోదా శనివారం




టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నానినటిస్తోన్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం' వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నాడు. గ్యాంగ్‌లీడర్ ఫేం ప్రియాంక అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 29న విడుదల చేస్తున్నారు. కాగా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో మేకర్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. కాగా ట్రైలర్ టైంను గుర్తు చేస్తూ నాని హంగామా షురూ అంటూ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎక్స్‌లో నయా లుక్ ఒకటి షేర్ చేసింది. ఈ లుక్ చూసిన అభిమానులు ట్రైలర్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని తెగ ఎదురుచూస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఆఫీసులో నాని.. డ్యూటీ లో ప్రియాంకా మోహన్ చాట్‌లో ఉన్న స్టిల్స్ షేర్ చేశారని తెలిసిందే.. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోన్న ఈ మూవీలో ఎస్‌జే సూర్య కీలక పాత్ర పోషిస్తున్నాడు. జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వస్తోన్న ఈ మూవీ ఇతర భాషల్లో ఞాబీసాజీబ ఞాజీబిబీసటజా టైటిల్‌తో రిలీజ్ కానుంది.

## రాజమౌళి అంకిత భావం అందరికీ స్ఫూర్తి

### మోడ్రన్ మాస్టర్స్' డాక్యుమెటరీపై రామ్‌చరణ్



దర్శకధీరుడు రాజమౌళిపై ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ 'మోడ్రన్ మాస్టర్స్' పేరుతో డాక్యుమెంటరీ రూపొందించిన సంగతి తెలిసిందే. ఇటీవలే అందుబాటులోకి వచ్చిన ఈ డాక్యుమెంటరీ మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. ఇప్పటికే దీనిపై పలువురు ప్రముఖులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ పోస్ట్ పెట్టారు. తాజాగా రామ్ చరణ్ ఈ డాక్యుమెంటరీ పై ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. 'రాజమౌళికి సినిమాలపై, కథలపై ఉన్న అంకితభావం ఎంతో మందిలో స్ఫూర్తి నింపుతుంటుంది. ఈ 'మోడ్రన్ మాస్టర్స్' డాక్యుమెంటరీ ఆయన ఉజ్వల కెరీర్‌కు మనమిచ్చే సరైన గౌరవం' అని పేర్కొన్నారు. ఈ డాక్యుమెంటరీలో రాజమౌళి గురించి రామ్ చరణ్ మాట్లాడారు. ఆయన దర్శకత్వంలో 'మగధీర', 'ఆర్‌ఆర్‌ఆర్'లలో నటించడంపై తన అనుభవాలను పంచుకున్నారు. సినిమాలంటే రాజమౌళికి ఎంతో గౌరవమన్నారు. రాఘవ్ కన్నా దర్శకత్వం వహించిన ఈ డాక్యుమెంటరీ 'నెట్‌ప్లిక్స్'వేదికగా ఆగస్టు 2నుంచి అందుబాటులోకి వచ్చింది. పలువురు హాలీవుడ్ దర్శకులు, సినీ ప్రముఖులు రాజమౌళిపై వారి అభిప్రాయాలను తెలియజేశారు. టాలీవుడ్ స్టార్ హీరోలు కూడా ఈ దర్శకధీరుడితో వారి అనుబంధాన్ని పంచుకున్నారు. రాజమౌళి ప్రస్తుతం మహేశ్‌బాబుతో తీయనున్న ప్రాజెక్ట్‌తో బిజీగా ఉన్నారు. దీని ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తాజాగా మహేశ్ న్యూ లుక్‌లో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. రాజమౌళి సినిమా కోసమే ఆయన లుక్ మార్చుకున్నట్లు తెలుస్తోంది.

# గూగుల్‌ను అడిగితే నా గురించి చెబుతుంది

### మీడియా సమావేశంలో షారూఖ్ సరదా వ్యాఖ్యలు

బాలీవుడ్ హీరో షారుక్ ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్నారు. తాజాగా 77వ లోకార్నో ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్ఠాత్మకమైన పార్డో అల్లా కెరియరా అవార్డును అందుకొని అందరి దృష్టినీ ఆకర్షించారు. స్విట్జర్లాండ్ వేదికగా ఈ ఈవెంట్ జరిగింది. అక్కడి మీడియాతో మాట్లాడుతూ షారుక్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటున్నాయి. 'నా గురించి తెలియక పోతే గూగుల్‌ను అడగండి. అది ఏం చెబుతుందో విని నన్ను ప్రశ్నలు అడగండి' అని షారుక్ సరదాగా అన్నారు. ఈ వ్యాఖ్యలపై గూగుల్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో స్పందించింది. మీరు కింగ్ అనే అర్థం వచ్చేలా కిరీటం ఎమోజీని పోస్ట్ చేసి షారుక్‌ను ట్యాగ్ చేసింది. దీనిపై అభిమానులు ఆసక్తికర కామెంట్స్ చేస్తున్నారు. 'సినీ పరిశ్రమకు మీరు కింగ్' అని ఓ నెటిజన్ కామెంట్ చేయగా.. 'మీరు కింగ్ అని గూగుల్‌కు కూడా తెలుసు' అని మరో అభిమాని అన్నారు. ఈ ఈవెంట్‌లో షారుక్ మాట్లాడుతూ.. దక్షిణాది చిత్రపరిశ్రమపై ప్రశంసలు కురిపించారు. 'సౌత్ ఇండస్ట్రీలో ప్రతిభావంతులైన వారున్నారు. గొప్ప కథలను తెరకెక్కిస్తున్నారు. భారతీయ సినీ రంగంలో గొప్ప సూపర్ స్టార్‌లు చాలా మంది సౌత్ నుంచి వచ్చిన వారే. అక్కడి వారితో కలిసి నేను పనిచేశాను. ఎక్కువ మంది దర్శకులతో కలిసి వర్క్ చేయాలని ఆసక్తిగా ఉన్నాను. ఎందుకంటే సౌత్ ఇండస్ట్రీ ఎప్పుడూ ప్రత్యేకమే. మణిరత్నం దర్శకత్వంలో 'దిల్‌సే'లో నటించాను. ఇంతకు మించి నాకు ఇంకేం కావాలి. 'బాహుబలి', 'ఆర్‌ఆర్‌ఆర్', 'జవాన్' వంటి చిత్రాలు ఇండియన్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి. భారీ బ్జడెట్ చిత్రాలను రూపొందించడంలోనూ దక్షిణాది పరిశ్రమ ముందుంటుంది' అని చెప్పారు.

చిత్ర పరిశ్రమకు ఆయనందించిన సేవలకుగాను షారుక్ పార్డో అల్లా కెరియరా అవార్డును అందుకున్నారు. ఇలాంటి గౌరవాన్ని పొంది చరిత్ర సృష్టించిన మొదటి భారతీయ నటుడిగా షారుక్ ఖాన్ నిలిచారు. సినిమాల విషయానికొస్తే.. సుజోయ్ ఘోష్ దర్శకత్వంలో షారుక్ 'కింగ్'లో నటించనున్నారు.




# కమిటీ కుర్రోళ్ళు నిర్మాతగా నీహారిక సక్సెస్

### అభినందనలు తెలుపుతున్న సినీ ప్రముఖులు

నిర్మాతగా వ్యవహరించిన తొలి సినిమా కమిటీ కుర్రోళ్ళుతోనే విజయాన్ని అందుకున్నారు నిహారిక. 16 మంది కొత్త నటీనటులతో 'కమిటీ కుర్రోళ్ళు' ను నిర్మించారు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. దీంతో సినీ సెలబ్రిటీలు ఆమెకు శుభాకాంక్షలు చెబుతున్నారు. తాజాగా రామ్ చరణ్ ఈ సినిమాను ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. 'నిహారిక.. ఘన విజయాన్ని సాధించినందుకు అభినందనలు. ఈ విజయానికి నువ్వు అర్హురాలివి. నీ టీమ్‌తో కలిసి నువ్వు పడిన కష్టం.. నీ కృషి, అంకిత భావం నిజంగా స్ఫూర్తిదాయకం. 'కమిటీ కుర్రోళ్ళు'లో భాగమైన అందరికీ అభినందనలు. ముఖ్యంగా ఈ కథకు జీవం పోసిన దర్శకుడు యదు వంశీకి ప్రత్యేక అభినందనలు' అని పేర్కొన్నారు. తాజాగా దర్శకధీరుడు రాజమౌళి కూడా ఈ టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే హీరో నానితో పాటు.. సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్, స్టార్ డైరెక్టర్‌లు నాగ్ అశ్విన్, క్రిష్, సుకుమార్‌లు 'కమిటీ కుర్రోళ్ళు' టీమ్‌ను అభినందించారు. నూతన దర్శకులు, నటీనటులను ప్రోత్సహించాలని, కొత్త కథలను ప్రేక్షకులకు చేరువ చేయాలనే ఉద్దేశంతో నటి నిహారిక దీన్ని నిర్మించారు. గ్రామీణ నేపథ్యంలో సాగే విభిన్నమైన కథతో వంశీ దీనిని రూపొందించారు. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ మూవీ సినీప్రియుల ఆదరణను సొంతం చేసుకుంది. ఈ విజయం పై నిహారిక మాట్లాడుతూ.. తాను జీవితంలో ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాల్లో నిర్మాతగా మారడం ఒకటన్నారు.



# ఓటిటిలోకి త్వరలోనే కల్కి 2898 ఏడీ'

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త జోష్ నింపుతోంది. ఆగస్టు 23 నుంచి ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారం కానున్నట్లు తెలుస్తోంది. దీని హిందీ వెర్షన్ మాత్రం అదే తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుందనే వార్తలు వైరల్ అవుతున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. కురుక్షేత్రం తర్వాత ఆరు వేల ఏళ్లకు మొదలయ్యే కథ ఇది. భూమిపై తొలి నగరంగా పురాణాలు చెబుతున్న కాశీ, అప్పటికి చివరి నగరంగా మిగిలి ఉంటుంది. భూమిపై ఉన్న అన్ని వనరులను పీల్చేసి స్వర్గంలాంటి కాంప్లెక్స్‌ని నిర్మించి పాలిస్తుంటాడు సుప్రీం యాస్కిన్ (కమల్‌హాసన్). కాశీలో బౌంటీ ఫైటర్ అయిన భైరవ (ప్రభాస్) యూనిట్స్‌ని సంపాదించి కాంప్లెక్స్‌కి వెళ్లి అక్కడ స్థిరపడిపోవాలనే ప్రయత్నాల్లో ఉంటాడు. సుప్రీం యాస్కిన్ తలపెట్టిన ప్రాజెక్ట్ కె కోసం, కాంప్లెక్స్ సైన్యం కాశీకి వచ్చి గర్భం దాల్చే అవకాశాలున్న అమ్మాయిల్ని కొనుగోలు చేసుకుని వెళుతూ ఉంటుంది. అలా ఎంతోమంది అమ్మాయిల్ని ప్రాజెక్ట్-కె కోసం గర్భవతుల్ని చేసి, వారి నుంచి సీరమ్ సేకరిస్తూ ప్రయోగాలు చేపడుతుంటారు. అలా సుమతి (దీపికా పదుకొణె) కాంప్లెక్స్‌లో చిక్కుకుపోయి గర్భం దాలుస్తుంది. మరోవైపు రేపటి కోసం అంటూ శంబల ప్రజలు ఎన్నో త్యాగాలు చేస్తూ ఓ తల్లి కోసం ఎదురు చూస్తుంటారు. ఆ తల్లి సుమతి అని నమ్ముతారు. మరి ఆమెని కాంప్లెక్స్ ప్రయోగాల నుంచి ఎవరు కాపాడారు? చిరంజీవి అయిన అశ్వత్థామకీ, భైరవకీ సంబంధం ఏమిటి?సుప్రీం యాస్కిన్ ప్రాజెక్ట్ - కె లక్ష్యమేమిటి?అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే!
-



## ఎల్ఐసి రామగుండం బ్రాంచ్ కార్యాలయంలో కేరళ వరద సహాయ నిధి వసూలు




**జ్యోతి నగర్ ఆగస్టు 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కేరళ రాష్ట్రంలో కొండ చరియలు విరిగిపడి వరద భీభత్సం మూలంగా ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన వయనాడ్ ప్రజానీకానికి సహాయం అందించడంలో భాగంగా మంగళవారం ఎల్ఐసి, రామగుండం బ్రాంచ్ కార్యాలయ సిబ్బంది నుండి రు.4126/-విరాళాలు సేకరించారు. సిఐటియు ఎన్ టి పి సి రామగుండం ఏరియా కమిటీ సేకరించిన ఈ డబ్బును జిల్లా కమిటీ నుండి రాష్ట్ర కమిటీ ద్వారా కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపించడం జరుగుతుంది. ఈ సందర్భంగా సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎన్ బిక్షపతి మాట్లాడుతూ, కేరళలోని వయనాడులో కొండ చర్యలు విరిగి వరద బీభత్సం జరగడం వల్ల ఇప్పటికే 400 పైగా మరణాలు సంభవించడంతోపాటు వేలాదిమంది క్షతగాత్రులు అయ్యారు. ఇంకా 100 మందికి పైగా ఆచూకీ తెలియలేదు. మూడు గ్రామాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. అపారమైన ఆస్తి నష్టం జరిగింది. ఇలాంటి పరిస్థితులలో వయనాడ్ ప్రజలను ఆదుకోవడంలో భాగంగా సహృదయంతో రామగుండం ఎల్ఐసి సిబ్బంది స్పందించి విరాళాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ తరఫున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులు టి రవీందర్, ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ రామగుండం బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు రవికాంత్, శివప్రసాద్, కోశాధికారి అవినాష్ గారలు పాల్గొన్నారు.

## జన జాగరణ జయప్రదం చేయాలని కరపత్రాల పంపిణీ



**జ్యోతి నగర్ ఆగస్టు 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ తెలంగాణ,రాష్ట్ర జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియనులు మరియు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ రైతు,కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని అలాగే స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 14న జరిగే "జన జాగరణ" జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ మాట్లాడుతూ అనేక త్యాగాలు, రక్త తర్పణతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మారుస్తూ, వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానానికి మంగళం పాడుతూ, పారిశ్రామిక సంబంధాల కోడ్ చట్టంతో సమ్మె హక్కును కాలరాస్తూ, సామాజిక భద్రత కోడ్, వృత్తి సంబంధిత రక్షణ ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్, పిఎఫ్ ఈఎస్ఐ,వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలి వేటు వేస్తున్నదని మండిపడ్డారు. ఆనాడు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారత ప్రజలు సుదీర్ఘ పోరాటం చేస్తే నేడు స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చిన బిజెపి కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను, ఆర్థిక సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతుందని, కేంద్ర బిజెపి వినాశనకర చర్యలన్నింటినీ కార్మిక వర్గం ఐక్యంగా ఎదుర్కోవాలని, రైతు కార్మిక ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ,అఖిలభారత పిలుపును తెలంగాణ రాష్ట్ర కార్మిక,రైతు సంఘాలు ఇందులో భాగస్వాములై ఆగస్టు 14 అర్ధరాత్రి వరకు జన లిజాగరణలి దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ నాయకులు ఎండి యాకూబ్, దండ రాఘవరెడ్డి, కాదశి మల్లేష్, కనకయ్య, హుస్సేన్ రెడ్డి, సంపత్, నరేష్, ధరణి రాజయ్య,శ్రీకాంత్, దేవేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చెల్మా రెడ్డి పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉంటా: దాసరి ఉష



**ఓదెల /పెద్దపల్లి ఆగస్టు 13(అక్షరం న్యూస్):** పార్టీ కార్యకర్తలకు ప్రజలకు అండగా ఉంటూ ఏ కష్టం వచ్చినా ఎలాంటి సమస్య వచ్చినా అండగా ఉంటానని చెప్పిన దాసరి ఉష ఈ సందర్భంగా మంగళవారంఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో దాసరి ఉష ముఖ్య కార్యకర్తలను కలిశారు అనంతరం మాట్లాడుతూ ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేక సమస్యకు స్పందిస్తూ సమస్య తీరేవరకు పోరాడదాం అని పిలుపునిచ్చారు ఈ నేపథ్యంలో గత అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికలు జరిగిన తర్వాత పార్టీ కార్యకర్తలు పార్టీ నాయకత్వం కొంత వరకు అందుబాటులో లేకపోవడం పార్టీ కోసం పని చేసే కార్యకర్తల నిరుత్సాహం పడడం చాలా బాధాకరమని మీరు ఎటువంటి బాధ పడాల్సిన అవసరం లేదు అని మీకు ఎలాంటి సమస్యలున్న ఏమైనా అవసరాలు ఉన్న మీకు అందుబాటులో ఉంటాను అని రానున్న రోజుల్లో ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తు పోరాటం చేద్దాం ప్రజలకి ప్రభుత్వ హామీలు అన్ని అమలు చేసే వరకు ప్రశ్నిస్తూనే మన ఉద్యమం కొనసాగిద్దాం అని అన్నారు ఈ కార్యక్రమం లో తెలంగాణ జాగృతి మండల అధ్యక్షుడు జోంగొని వెంకటేష్ గౌడ్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగొని శ్రీకాంత్ గౌడ్,గూడెం మాజీ సర్పంచ్ గోవిందుల ఎల్లాస్వామి,ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు మధుసుదన్ రెడ్డి, బండి సతీష్, బండ నిఖిల్, గట్టు మహేష్, అశోక్, కళ్యాణ్, కుమార్, రాధ, మహిళలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం వైద్యాధికారి సృజన

**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 13(అక్షరం న్యూస్):** ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని డాక్టర్ సృజన అన్నారు ఈ సందర్భంగా మంగళవారం గూడెం మాయమ్మ పల్లి గ్రామాలలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు అనంతరం వైద్యాధికారి సృజన మాట్లాడుతూ ప్రజలకు అనేక సీజనల్ వ్యాధుల తో బాధపడుతున్నారని తెరవడంతో వెంటనే ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం ప్రతి ఒక్కరికి పరీక్షలు చేసి సరియైనటువంటి మందులు ఇవ్వడం జరుగుతుందని పేషంట్ల పరిస్థితులను బట్టి పై హాస్పటల్ పంపించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు తప్పకుండా ఆరోగ్య శిబిరంలో పాల్గొని వారికున్న సమస్యలను తగ్గించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మాధవి ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు



# మల్కాపూర్ శివారులో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**- రోధిస్తున్న బాధితులు**

**జ్యోతి నగర్. ఆగస్ట్ 13 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్కాపూర్ శివారులో ఇటీవల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలు నిర్మించుకున్న ఇళ్లను రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కూల్చివేసే కార్యక్రమం చేపట్టారు. గత సంవత్సరం క్రితం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేపట్టి మల్కాపూర్ గ్రామ శివారులోని సర్వేనెంబర్ 36, 37, 38 లో గల సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమిలో పేదలచే అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టారు , ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు జరిగిన పేదల ఇళ్ల నిర్మాణం సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు వారికి మద్దతు ప్రకటించారు, అప్పటినుండి ఇప్పటివరకు ఇంటి నిర్మాణాలపై ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, గత కొద్దిరోజుల నుండి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఇదే ప్రాంతంలో మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్ టి పి) లను ఏర్పాటు చేస్తామని వీటిని తొలగించాలని తెలుపుతూ మంగళవారం తెల్లవారుజామున మున్సిపల్ కార్పొరేషన్ చెందిన సిబ్బంది వచ్చి సుమారు 40 ఇళ్లకు పైగా కూల్చి వేశారని బాధితులు రోదిస్తూ వివరించారు, ఒక ఇంటికి లక్ష నుండి లక్ష యాభై వేలు ఖర్చు చేసి ఇల్లు నిర్మించుకున్నామని వాటిని కూల్చివేయడంతో తీవ్రంగా నష్టపోతున్నామని వాపోయారు, కార్పొరేషన్ అధికారులు జరుగుతున్న కూల్చివేతను రాజకీయ పార్టీలు అడ్డుకోవడం లేదని వాపోయారు. తమకు ఇల్లు ఇవ్వాలని నష్టపరిహారం చెల్లించాలని పలువురు డిమాండ్ చేశారు.

**ప్రభుత్వ పథకాలలో బాధితులకు సహకరిస్తాం. : కమిషనర్ కాంత్**

మల్కాపూర్ గ్రామ శివారులో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించుకున్న ఇళ్లను తొలగిస్తున్నామని బాధితులకు ప్రభుత్వం నుండి లభించే ఇతర ఇంటి నిర్మాణ స్కీములలో వీరికి ప్రాధాన్యత ఇచ్చి సహకరిస్తామని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు, మల్కాపూర్ శివారులో గల సర్వేనెంబర్ 36 ,37 ,38 లలో సుమారు 40 ఎకరాలపైగా ప్రభుత్వ భూమి ఉందని ఇందులో మురుగునీటి శుద్ధి కేంద్రం ఎస్టిపిల ఏర్పాటు కోసం అమృత్ పథకం కింద నిధులు మంజూరయ్యాయని ఇదే స్థలంలో ఏర్పాటు కోసం టెండర్ కూడా పూర్తయిందని అన్నారు, ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం జరిగిన వాటిని కూల్చివేస్తున్నామని అన్నారు ఈ విషయంలో గత వారం రోజుల నుండి బాధిత కుటుంబాలకు సూచిస్తున్నామని తెలిపారు.




# ఎన్నికల్లో పద్మశాలీలు భాగస్వామ్యం కావాలి

**-18న సంఘం రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక**

**-పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బాలరాజు**

**జఫర్ గడ్, ఆగష్టు13, అక్షరంన్యూస్ :** తొలిసారిగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించబోతున్న పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికల్లో పద్మశాలీలంతా భాగస్వామ్యం కావాలని ఆ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు వేముల బాలరాజు కోరారు. ఎన్నికల వాల్ డోల్ పోస్టర్ల ఆవిష్కరణ మంగళవారం జఫర్గడ్ లో జరిగింది ముఖ్యఅతిథిగా హాజరైన బాలరాజు మాట్లాడుతూ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రామా శ్రీనివాస్ అకాల మరణంతో ఎన్నిక అని వార్యమైందన్నారు. ఈనెల 18వ తేదీన రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక నిర్వహిస్తున్నా మన్నారు.బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేసే విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 99 కేంద్రాలు, జనగామ జిల్లాలో జనగామ,పాలకుర్తి ,జఫర్గడ్ ,తదితర ప్రాంతాల్లో 8 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశామన్నారు, రాష్ట్రంలో మొత్తం 48,380 మంది, జిల్లాలో 3,000 మంది పద్మశాలీలు ఓటర్లుగా నమోదు చేసుకున్నారన్నారు. వీరంతా బాధ్యతగా ఈనెల 18వ తేదీ ఆదివారం ఆయా కేంద్రాల్లో ఉదయం ఏడు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించే పోలింగ్ లో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్ర అధ్యక్ష పదవికి వల్లకాటి రాజకుమార్, బూర మల్లేశం అనే ఇద్దరు పోటీలో ఉన్నారన్నారు. సమస్యల పరిష్కారం కోసం పద్మశాలీలు సంఘటితం కావాలన్నారు. ఈ సమావేశంలో పద్మశాలి సంఘం జిల్లా ప్రతినిధులు దోర్నాల వెంకటేశ్వర్లు, గుమ్మడవెల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు మామిడాల సోమనారాయణ, టౌన్ అధ్యక్షుడు బైరి వెంకటేశ్వర్లు, ప్రతినిధులు ఈరబత్తిని అంజయ్య, బైరి రవి, ఉపేందర్, కందకట్ల శివప్రసాద్, పాము నరసింహారాములు, బైరి అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# మువ్వన్నెల జెండాతో కదం తొక్కిన బిజెపి శ్రేణులు







**- బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో భారీ ర్యాలీ...**

**జ్యోతి నగర్ ఆగస్టు 13 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** గోదావరిఖని మున్సిపల్ ఆఫీస్ జంక్షన్ వద్ద భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు "హర్ గర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ ఆఫీస్ జంక్షన్ వద్ద నుండి రాజేష్ టాకీస్ ప్రధాన చౌరస్తా వరకు జాతీయ జెండాలతో భారత్ మాతాకీ జై వందేమాతరం అను నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం విద్యార్థిని విద్యార్థులకు జాతీయ జెండాను పంపిణీ చేసి ప్రతి ఇంటి ఇంటికి జాతీయ జెండాను పెట్టాలని వారిని కోరారు. బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మువ్వన్నెల జెండా ధరించిన బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీలో కదం తొక్కారు. ర్యాలీ వెంటనే నినాదాలు చేస్తూ ఆనాటి స్వతంత్ర పోరాటాన్ని తలపింప చేశారు. ర్యాలీ అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ

స్వాతంత్ర్యానికి జరిపిన ప్రయాణం చాలా సుదీర్ఘమైనది మరియు కఠినమైనది, ఒక స్వతంత్ర భారతాన్ని కలగన్న ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల పట్టుదలతో ఒక్క తాటి మీదకి వచ్చి.. మహాత్మ గాంధీ యొక్క హింసారహిత నిరసన నుండి భగత్ సింగ్ యొక్క నిప్పు కనికలు చిందే తిరుగుబాటు వరకు, ప్రతి ఒక్కరు దేశ కాంక్ష స్ఫూర్తికి తోడ్పడారు. అణిచివేతను ఎదిరించిన వారి కథలు, దశాబ్దాల తరువాత కూడా, మన కళ్లలో కన్నీళ్లు తెప్పిస్తాయి. భావితరాలు స్వేచ్ఛ గాలి పీల్చేందుకు, ప్రాణాలు సైతం అర్పించేందుకు సిద్ధంగా ఉన్న యువకులు, యువతుల జ్ఞాపకాలు మనల్ని ఉద్వేగభరితులుగా మారుస్తాయి.



స్వాతంత్ర్య దినోత్సవం కృతజ్ఞతా భావాన్ని కూడా మేల్కొలుపుతుంది. మన స్వేచ్ఛను పొందేందుకు తమ ప్రాణాలను అర్పించిన వారికి మనం ఎప్పటికీ రుణపడి ఉన్నాం. వారి ప్రయాసల ఫలితాలు చూడకుండా, తమ అందరిదీ ప్రాముఖ్యం తక్కువ కాకపోయినా, చరిత్ర పుస్తకాలలో వారి పేర్లు లేకపోవచ్చు. వారి త్యాగాలు, వారికీ సరైన గౌరవం ఇవ్వాలని, భారతదేశాన్ని మెరుగుపరచడంలో మన బాధ్యతను గుర్తు చేస్తాయి.

స్వాతంత్ర్య దినోత్సవం అంటే, కేవలం గతాన్ని స్మరించడం మాత్రమే కాదు, భవిష్యత్తును నిర్మించడం. మనం స్వేచ్ఛలో బతకడానికి ఇచ్చిన స్వతంత్ర స్వేచ్ఛను మన తర్వాతి తరాలకు సంరక్షించేందుకు, సంరక్షించే బాధ్యత గురించి గుర్తుచేసే భావోద్వేగపూరిత అని వారు అన్నారు...

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హన్మంతు గౌడ్, చెన్నూరి అసెంబ్లీ ప్రబారి క్యాతం వెంకటరమణ,కోమల మహేష్,అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ మరియు మండల అధ్యక్షులు కొడూరి రమేష్,జనగామ భూమయ్య,గోపగాని నవీన్ గౌడ్,మిట్టపల్లి సతీష్,బానాల స్వామి,మామిడాల శ్రీనివాస్..

నాయకులు తడగొండ నరసయ్య,

పిడుగు క్రిష్ణ,మచ్చ విశ్వాస్,పంగ రవి, మామిడి వీరేశం,కోమ్మ స్వామి,మేరుగు శ్రీనివాస్,అందె రాజ్ కుమార్, ఐత పవన్,ఈదునూరి చిరంజీవి,సిలివేరు అంజి,పల్లికొండ నర్సింగ్,పూర్ణచందర్,జక్కుల ప్రవీణ్,ఆకాశ్ గౌడ్, బియ్యాల మహేందర్,బొడ్డుపల్లి రంజిత్,బుంగ మహేష్,దాసరి ఉషాల్, నాగేంద్రబాబు,గంగరాజు,శ్రీను,శంకర్,మొగిలి,పద్మ ,అపర్ణ,సంపూర్ణ తదితరులు పాల్గోన్నారు.





## పెద్దపల్లి హనుమాన్ దేవాలయంలో అదనపు కలెక్టర్ ప్రత్యేక పూజలు



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 13 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలోని రైల్వేస్టేషన్ లోని హనుమాన్ ఆలయంలోని, శివాలయంలో మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ జి.శ్యాంప్రసాద్ లాల్ దంపతుల ప్రత్యేక పూజలు చేశారు.

## జయ్యారం పాఠశాలలో వైద్య శిబిరం



**జ్యోతి నగర్ ఆగస్టు 13 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** పాలకుర్తి మండలం జయ్యారం ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు దద్దుర్లు మరియు సీజనల్ వ్యాధులు వస్తున్నాయి

ఒకసారి పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్య నరేష్ పుట్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాయి సూర్య గారిని కోరగా వారు వెంటనే స్పందించి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు సీజనల్ గా వచ్చే వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచనలిస్తూ దద్దుర్లు మరియు సీజనల్ వ్యాధులు దగ్గు జలుబు జ్వరం లాంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి సూర్య, జయ్యారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, గ్రామ కార్యదర్శి సాయి చరణ్ రెడ్డి, హాస్టల్ వార్డెన్ తిరుపతి, ఏఎన్ఎం సరిత తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూస్ పంపిణీ

**మెదక్, బ్యూరో, నర్సాపూర్, ఆగస్టు, 13( అక్షరం న్యూస్):** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజవర్గం శివంపేట్ మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన దాత రాఘవరెడ్డి పిల్లుట్ల జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల లో విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పాల్గొని 6 వ తరగతి నుండి10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి జిల్లా నాయకులు మల్లేశం మండల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 13:** చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం అంకిత భావంతో కృషి చేయాలని పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల బాలరాజు అన్నారు. ఈ నెల 18న జరిగే పద్మశాలీ సంఘం రాష్ట్ర ఎన్నికలను విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన వాల్ పోస్టర్లను పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల బాలరాజు తదితరు నాయకులు మండల కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు ఐక్యతను చాటుకుంటూ అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఉందని. రైతు రుణ మాఫీ తరహాలో చేనేత రుణ మాఫీ కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం జిల్లా ప్రచారకార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి, సంఘం మండల అధ్యక్షుడు కర్మికొండ వెంకటేశ్వర్లు. దొర్నాల వెంకటేష్, గుండ కృష్ణమూర్తి, మచ్చ బాలనర్సు, కరిమికొండ శివ, సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రైతు సదస్సును జయప్రదం చేయండి..

**- వైరా సభకు భారీగా తరలిరండి..రైతుల శ్రేయస్సు ప్రభుత్వ లక్ష్యం ..**

**- కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్**



**ఖమ్మం/వైరా ఆగస్టు 13 (అక్షరంన్యూస్):** ఈనెల 15వ తేదీన వైరాలో జరుగు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కొనిజర్ల మండలం నుండి భారీగా ప్రజలు తరలిరావాలని జిల్లా కాంగ్రెస్ నేత, మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు అన్నారు. కొనిజర్ల మండల కేంద్రంలో మంగళవారం మాట్లాడుతూ... మండలం నుండి 15,000 మంది బహిరంగ సభకు తరలించేందుకు కాంగ్రెస్ పార్టీ సమాయత్త మవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంక్షేమ పథకాలను మాత్రం నిరంతరాయంగా కొనసాగిస్తుందన్నారు. రైతులకు రుణ భారం కాకూదని, ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఇచ్చే అధిక ప్రాధాన్యతే రుణమాఫీ కార్యక్రమమని అన్నారు. రైతు రుణమాఫీ అనేది రైతులకు పండగ లాంటిదని, రైతులకు రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందని తెలిపారు. మొదటి విడతలో ఒక లక్ష రూపాయలు రుణమాఫీ రైతు ఖాతాలో జమ అవుతుందని అన్నారు. మీ రుణం జీరో అవుతుందని అన్నారు. రైతులు రుణమాఫీ కాలేదని అధైర్య పడవద్దు అని రెండో విడత, మూడో విడతలో రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అండగా ఉండి సలహాలు అందించి రుణమాఫీ పథకంలో అర్హత కలిగిన ప్రతి రైతు లబ్ది పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు గ్రామాల్లో నేతలు బహిరంగ సభకు నిర్దేశించిన లక్ష్యాన్ని అనుగుణంగా ప్రజలను తరలించాలని కోరారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**- మత్తు పదార్థాలకు బానిస కాకూడదు...**

**- ఎస్సై జినత్ కుమార్...**



**మహబూబాబాద్ /గార్ల /ఆగష్టు 13/అక్షరం న్యూస్:** ఏఐఎస్ఎఫ్ 89 వ ఆవిర్భావ దినోత్సవ వార్శికోత్సవాల సందర్భంగా ఏఐఎస్ఎఫ్ గార్ల మండల సమితి ఆద్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యాంటి డ్రగ్స్ మరియు కొత్త చట్టాల పై కళాశాల ప్రిన్సిపల్ రాజకుమారి అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గార్ల ఎస్సై జినత్ కుమార్ ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై జీనోత్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని డ్రగ్స్ వల్ల జీవితాలు రోడ్డున పడతాయని మాదకద్రవ్యాలకు అలవాటు పడి మీ జీవితాలే కాకుండా మీ కుటుంబ సభ్యుల జీవితాలు కూడా రోడ్డున పడుతాయి అని అన్నారు. గంజాయి మరియు డ్రగ్స్ ను నిర్మూలించడానికి రాష్ట్ర ప్రభుత్వం యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ బ్యూరో కు పూర్తి భాద్యతలు అప్పగించింది అని డ్రగ్స్ టెస్టుల కోసం కొత్త కిట్స్ అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఈ కిట్స్‌తో యూరిన్ శాంపిల్స్ లేకుండానే.. కేవలం నిమిషాల వ్యవధిలో ఓ వ్యక్తి డ్రగ్స్ తీసుకున్నాడా లేదా అనేది నిర్ధారించవచ్చని అన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లాగానే.. డ్రగ్స్ టెస్ట్ కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ఒక్క సారి డ్రగ్స్ కేసు నమోదు అయితే జీవితాంతం ఆ నిందని మోయాల్సి ఉంటుంది అని అన్నారు. యువత మత్తుకు బానిసై జీవితాలను ఛిద్రం చేసుకోవద్దని డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని తెలియజేశారు.మీ స్నేహితులే గానీ మీకు తెలిసిన వారైన గంజాయి మరియు డ్రగ్స్ కు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అలాంటి వారిని గుర్తించి అట్టి వ్యక్తుల వివరాలు చెప్పిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని అన్నారు. ఈ సొసైటీ బాధ్యత మనందరి పై ఉన్నదని అన్నారు. కొత్త చట్టాల పై కూడా అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దు అని అన్నారు. కొత్త చట్టాల నియమ నిబంధలను పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గార్ల మండల వైస్ ఎంపీపీ కట్టేబోయిన శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్,స్టుడెంట్ కౌన్సిలర్ బానోత్ జోగ్యానాయక్, యాంటి ర్యాగింగ్ కౌన్సలర్ బి. లక్మాలాల్, వైస్ ప్రిన్సిపల్ ఇస్లావత్ చామ్లు, ఎన్ఎస్ఎస్పిఓ ప్రసాదరావు, అధ్యాపకులు వేముల రవిందర్, సత్యనారాయణ, సోమన్న, టీ. నాగేశ్వరావు, శ్రీనివాస్, రాంబాబు, పి.సుజాత,సుజాత,స్రవంతి, సంద్యారాణి ఏఐఎస్ఎఫ్ కళాశాల నాయకత్వం సాంబశివ, సంతోష్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూర్‌లో నాస్ శిక్షణ కార్యక్రమం..





**ఖమ్మం/ వైరా ఆగస్టు 13 (అక్షరంన్యూస్):** మంగళవారం ఎన్ ఏఎస్ సంబంధించి (నవంబర్లో జాతీయస్థాయిలో నిర్వహించనున్న పరీక్షకు సంబంధించి) ఉపాధ్యాయులకు ఆగస్టు 12 ,13 తేదీలలో శిక్షణ కార్యక్రమంలో భాగంగా భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు జెడ్ పి హెచ్ యస్ ఏన్కూర్ నందు నిర్వహించబడు తున్నట్లు కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు శ్రీ కే సైదయ్య తెలిపారు. ఈ పరీక్ష ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించారు. గతంలో 2017, 2021 సంవత్సరాల్లో నిర్వహించబడ్డాయి. ఈ పరీక్షలు తెలుగు, ఇంగ్లీష్, గణితము, సైన్స్ సోషల్ సబ్జెక్టులలో నిర్వహించబడతాయి. మన విద్యార్థుల పెర్ఫార్మెన్స్ మెరుగుపరచుకొని దేశంలోనే ఉన్నత స్థానంలోనికి మన రాష్ట్రాన్ని ఉంచడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కల్లూరు, తల్లాడ, ఏన్కూరు మండలాలకు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు హాజరు. రిసోర్స్ పర్సన్స్ గా డి.నరసింహారావు, పి. కరుణ లు ఉన్నారు.

# రైతు అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం



**- రైతు రుణమాఫీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, టిపిసిసి కార్యదర్శి రాంరెడ్డి గోపాల రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 13 (అక్షరంన్యూస్):** రైతుల అభివృద్ధి,సంక్షేమంకొరకు కాంగ్రెస్ పార్టీమాత్రమే కృషి చేస్తుందని,గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ ఖజానా ఖాళీ అవడమే కాకుండా తెలంగాణ ప్రజలపై 7 లక్షల కోట్ల రూపాయల రుణ భారం మోపినప్పటికీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట కు కట్టుబడిరైతు రుణమాఫీ కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని, రైతు రుణమాఫీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, టిపిసిసి కార్యదర్శి రాం రెడ్డి గోపాల్ రెడ్డి, సెంట్రల్ బ్యాంక్ సీఈవో అబీద్ ఉర్ రెహమాన్అన్నారు. మంగళవారం కామేపల్లి మండలంలోని తాళ్ల గూడెం బ్రాంచ్ మేనేజర్ మేళ రామస్వామి అధ్యక్షతన జరిగిన రైతు రుణమాఫీ కార్యక్రమంలో గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం, ఈనాడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే రైతు రుణమాఫీ చేపట్టిందని, రైతుకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని, రైతుకు 2004 నుండి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయని, ఒకప్పుడు వ్యవసాయం చేయలేక రైతులు భూములమ్ముకుని వలస వెళ్లే పరిస్థితి ఏర్పడిందని, మన్మోహన్ సింగ్ నేతృత్వంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం రావడం వలన రైతులను అభివృద్ధి ప్రదాతలుగా మారిపోయారని, కోరం కనకయ్య పేర్కొన్నారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ జిల్లా డిసిసిబి పరిధిలో 57,129 మంది రైతులకు దాదాపు 29 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందని, కామేపల్లి బ్రాంచ్ కు 913 మంది రైతులకు రెండు కోట్ల 40 లక్షల రూపాయలు రుణమాఫీ జరిగిందని వివరించారు, ఇంకా రుణమాఫీ రాని రైతులు అధికారులకు సరైన పత్రాలు చూపించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇటీవల డిసిసిబి డైరెక్టర్లు జిల్లాకు చెందిన మన రాష్ట్రమంత్రివర్యులు ను కలిసి ఏజెన్సీ ఏరియాలోకూడా వైయస్సార్ ప్రభుత్వం ఇచ్చినపట్టాలు పహానిలా ఆధారంగా రైతు రుణమాఫీ చేపట్టాలని వినతి పత్రం సమర్పించడం జరిగిందని, రాజకీయాలకతీతంగా జరిగే ఇలాంటి కార్యక్రమాలకు ప్రోటోకాల్ పాటించాలని ఉద్యోగులకు మల్లిబాబు యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగింజల నర్సిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, ఎస్.కె ఫతే మహమ్మద్ సీఐ తిరుపతిరెడ్డి కామేపల్లి ఎస్సై సాయి,జిల్లా సిపిఐ నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు,ఏఓ తారా దేవి, సొసైటీ సీఈఓ ముత్తయ్య, మాజీ ఎంపీటీసీ లు రా%శీ% రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య గ్రబు నాయక్ , కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు సొసైటీ డైరెక్టర్ బట్టు రమేష్, బానోత్ నరసింహ నాయక్, శీలం పుల్లయ్య, చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు యువజన కాంగ్రెస్ నాయకుడు దేవళ్ల రామకృష్ణ, మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, డైరెక్టర్లు, రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# వీధి కుక్కల సాయిర విహారం పలు బాలులపై వీధి కుక్కల దాడి







**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 13(అక్షరం న్యూస్):** మండలంలో పలు గ్రామాలలో కోతులు కుక్కలు బెడద విపరీతంగా ఉండడంతో ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. అధికారులు వీటిని నియంత్రించకపోవడం విచారకరమని కోతులు గ్రామాలలో మనుషులపై అనేక దాడులు నిర్వహిస్తున్నాయని ఇండ్లపై ఎక్కి సైరా విహారం చేసి విధ్వంసం సృష్టిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ నేపథ్యంలో కుక్కలు కూడా నియంత్రించకపోవడం విపరీతంగా వాటి సంఖ్య పెరిగి ఎక్కడ పడితే అక్కడ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని మీద పడి కొరకడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాజాగా గూడెం గ్రామంలో రేగుల ఈశ్వర్ ప్రసాద్ ఆరు సంవత్సరాలు రేవెల్లి వినయ్ 12 సంవత్సరాల అబ్బాయిని వీధి కుక్కలు వెంటబడి కరిచి గాయపరిచాయని పిల్లలను ఇద్దర్నీ వెంటనే కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారని సమాచారం ఈ నేపథ్యంలో వీధి కుక్కల నియంత్రణ చర్యలు తీసుకోకపోవడం వీధి కుక్కల నియంత్రణలో అధికారుల అలసత్వంతో నిండు ప్రాణాలను బలిగొనే అవకాశం ఉందని వీధి. కుక్కల దాడుల్లో పిల్లలు మహిళలు వృద్దులు పైపడి గాయపరుస్తున్నాయని మండలంలో అనేక గ్రామాలలో వీధి కుక్కల బెడద విపరీతంగా ఉండి. ఈ నేపథ్యంలో వీధి కుక్కల కూడా మనసు లాగే జీవించే హక్కు ఉంది వీధి కుక్కలను జనావాసాల దూరంగా వదిలిపెట్టి వాటికోసం ప్రత్యేక సెంటర్ ఏర్పాటు చేసి ఆహార అందించాలని కానీ ఎక్కడా కూడా అలాంటి చర్యలు చేపట్టలేదు వీధి కుక్కల నియంత్రణలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వహిస్తుందని స్పష్టంగా కనిపిస్తుందని పలు విమర్శలు వస్తున్నాయి వీధి కుక్కలు గర్భం దాల్చే సీజన్ మొదలు అవడంతో విపరీతంగా బజార్ల వెంట తిరుగుతూ కనిపించిన వారిపై పిల్లలు పై దాడులు చేస్తున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల బెడద ఉన్న ప్రాంతాల్లో గ్రామాల్లో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయాలని ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే వీధి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609